

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 231 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 18, జూలై 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్

# పనులవ్వక పస్తులుంటున్నారు



- కాలయాపనకు కారణాలేమిటి
- సొంత వాళ్లను సైతం వదలని తిప్పలు
- వందలసార్లు తిప్పుకొనంది పనులు జరగడం లేదు
- ఎంతలా వేధిస్తే అంతలా ఆనందం పొందుతున్నారు
- మకరం దారులను మరిపిస్తున్నారు.... పైసల కోసం తిప్పిస్తున్నారు
- గత పాలకుల తరీకలాగేనే.... " గీ" పాలకుల వంతైంది
- అధికారుల దుర్మార్గానికి అద్దం పట్టేలా తయారైన "మౌనం"
- డబ్బులు ఇస్తే తప్ప పనులు జరిగే ఆస్కారాలు లేవు
- ప్రభుత్వ అధికారులు సంపాదిస్తున్న ప్రైవేటు సొమ్ము పశుపేడతో సమానం
- సామాన్యులను చంపాలంటే కార్యాలయాల చుట్టూ తిప్పాల్సిందే : డాక్టర్ బరిగెల శివ


హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

పైసలిస్తే ఒక రకంలాగా పైసలు చెల్లించకుంటే మరో రూపంలో పనులు చేసే స్థాయికి వ్యవస్థలు దిగజారిపోవడం ప్రభుత్వంపై తీవ్రమైన ప్రభావం పడే ఆస్కారం ఉందని డాక్టర్ బరిగెల శివ అన్నారు.సామాన్య ప్రజలకు సకాలంలో పని చేయాలనే ఆలోచన ప్రభుత్వ శాఖలకు అధికారులకు ఏమాత్రం లేదన్నారు.సాధారణమైన పనులను చేయడానికి కూడా వందలసార్లు శాఖల చుట్టూ తిప్పుకుంటూ వేధించడం అధికారులకు ఆనవాయితీగా, అలవాటుగా,ఆహ్లాదకరంగా, మారిపోయిందన్నారు. రైతులను - మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ

జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





## తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపండి

సీఎం రేవంత్ కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ వినతి

హైద్రాబాద్ జై భీమ్ న్యూస్

తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపాలని కేంద్ర రైల్వే, ఐటీ, ఎలక్ట్రానిక్ శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ కి ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, నూతన ఆవిష్కరణలకు అనుకూలమైన వాతావరణం, ప్రపంచ స్థాయి పరిశోధన, అభివృద్ధి కేంద్రాల తెలంగాణలో ఉన్నందున ప్రతిపాదిత అడ్వాన్స్‌డ్ సిస్టమ్ ఇన్ ప్యాకేజీ టెక్నాలజీస్ ( ఏఎస్ఐపి) ప్రాజెక్ట్, మైక్రో ఎల్ఈడీ డిస్‌ప్లే ఫ్యాబ్ ప్రాజెక్ట్ క్రిస్టల్ మ్యాట్రిక్స్‌కు ఆమోదం తెలపాలని కోరారు. రాష్ట్ర ఐటీ, పరిశ్రమల - మిగతా 7లో..

## స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఇండోర్ ముందంజ

ఐదు అవార్డులు గెల్చుకున్న ఆంధ్రప్రదేశ్

రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారాయణ

5



## సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

3

ఆకట్టుకున్న ఊరేగింపు..డప్పు విన్యాసాలు

## కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ

ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

2







## మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి

మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు

మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలి

మంత్రి సీతక్క

వివరాలు 6లో

## బ్యాంకుల్లో ఏఐ - డిజిటల్ అరెస్టులు అరికట్టేలా ప్రణాళికలు

డిజిటల్ అరెస్టులను అరికట్టేలా ప్రత్యేక వ్యవస్థ - భావోద్వేగాలనూ పసిగట్టేలా ప్రోగ్రామింగ్

వివరాలు 2లో

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# పనులవ్వక పస్తులుంటున్నారు

మొదటి పేజీ తరువాయి

వేధించడంలో రెవెన్యూ అధికారులు,విద్యార్థులను వేధించడంలో విద్యాశాఖ అధికారులు,భక్తులను వేధించడంలో దేవాదాయ శాఖ , ప్రజలను వేధించడంలో పోలీస్ శాఖ అధికారులు,విష జ్వరాల బారిన పడిన ప్రజలను వేధించడంలో ఆరోగ్యశాఖ అధికారులు ఎవరికి వాళ్లే పైచేయిని సాధించడం కోసం ముందుకు సాగుతూ ఉండడం నేటి సమాజంలో చూడముచ్చటగా చూసేటటువంటి ప్రక్రియలా మారిపోయిందన్నారు. విద్యాశాఖలో కొంతమంది ఉన్నతాధికారులు పోలీస్ శాఖలో కొంతమంది ఉన్నత అధికారులు సామాన్య ప్రజలకు సహాయం చేయడం కోసం ఎదురోడ్డి స్థాయికి దిగి పని చేస్తున్నారన్నారు.అన్ని శాఖలలో ప్రజలకు మేలురకమైన పనులు చేయడానికి ఎక్కువగా కాలయాపన జరగడానికి ప్రధాన కారణం "పైకమే" నన్నారు.ప్రజలు కాయ కష్టం చేసుకుని పనులు దొరకక అనేక రకాలుగా ఆర్థికపరమైన ఇబ్బందులతో వేదన పడుతుంటే ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు కాక పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడుతున్నాయన్నారు. కొంతమంది రాజకీయ నాయకులు పేద ప్రజల గడప చుట్టూ తిరుగుకుంటూ కష్టాలను తెలుసుకొని కడుపునిండా అన్నం పెడుతూ ప్రజాసేవన చేస్తుంటే ఎక్కువ శాతం నాయకులు సొంత పనుల కోసం ఆర్భాటలను కొనసాగిస్తున్నారన్నారు.ప్రస్తుత రోజుల్లో సామాన్యులకు పనులు జరగాలంటే తీవ్రమైన కష్టంగా మారిపోయిందన్నారు దేశవ్యాప్తంగా పేదరికం పెట్రిల్లిపోతుండగా కష్టం విలువ తెలవని అధికారులు సామాన్యుల పాలిట శాసనదారులుగా మారి వాళ్లకు కావాల్సిన పనుల్లో కాళ్ళ వేళ్ళ పడిన పనులు చేస్తుండకపోవడమే కాకుండా పూర్తిగా కాలయాపన చేస్తూ కారణాలు లేకుండా కాలయముల్లా తయారవుతున్నారన్నారు.తల్లిదండ్రులు కాయ కష్టం చేసి చదివిస్తే పైకి వచ్చిన అధికారులు కొంతమంది కుటుంబాల నేపథ్యాన్ని జ్ఞాపకం చేసుకుంటూ అధికారిక హోదాలో ఆపద్బాంధవుల్లా వెలుగొందుతున్నారన్నారు.రాష్ట్రవ్యాప్తంగా పదుల సంఖ్యలో పోలీస్ ఉన్నతాధికారులు దేశానికే ఆదర్శవంతంగా నిలిచిపోయే సేవలు చేస్తూ వాళ్లు చూపిస్తున్న పని భారం అంతా పేదరికాన్ని నిర్మూలించడానికే అన్నట్లుగా కష్టపడుతుండడం ఆ మాత్రం పేద ప్రజలకు అన్నం దొరుకుతుందన్నారు.కరోణ సమయంలో పేద ప్రజలకు బువ్వ పెట్టింది పోలీస్ ఉన్నతాధికారులేనన్నారు.ఇతర శాఖల్లో అధికారులు తీరును తీక్షణంగా పసిగట్టాల్సి వస్తే గత పాలకుల తరికే గీ పాలనవంతైంది అన్నట్లుగా అధికారు ప్రభుత్వానికి పూర్తిగా చెడ్డ పేరు తీసుకురావడం కోసమే పని చేస్తున్నట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు.ఏ మాటకు ఆ మాట చెప్పుకోవాలి గాని తెలంగాణ రాష్ట్ర ప్రజల పట్ల అంకితభావంతో పనిచేస్తున్న నాయకులలో సీఎం రేవంత్ రెడ్డితన వంతు కృషి తన వంతు సాయం తన వంతు కష్టం తన వంతు శ్రమ తన వంతు దయ అన్నింటికి మించి తనదైన శైలిలో ప్రజలకు మేలు చేయాలని తాపత్రయ పడుతున్న తీరుకు పూర్తి వ్యతిరేకంగా అధికారులు వ్యవహరిస్తుండటం పట్ల ప్రజలకు తీరని అన్యాయం జరుగుతూ ఆకలి బతుకులతో అల్లాడిపోవలసి వస్తుందన్నారు.కొన్నిచోట్ల గౌరవప్రదమైన అధికార హోదాల్లో కొనసాగుతూ గాడిదలెక్కలు చేస్తుండేటోళ్లు లేకపోలేదన్నారు.మంచి తలంపు మంచి నిదర్శనం, మంచి మనసు, మంచి సేవ,మంచి సేవకు మంచి పాలన, మంచి పాలనకు ఆదర్శం ఆదర్శవంతమైన అధికారులేనని అభివర్ణించారు.చేస్తున్నదే మోసం ఆపై దబాయించడం ఎక్కువైపోతుందన్నారు.కొన్ని శాఖలలో నైతే ఎదురోడ్డి పనిచేస్తున్న అధికారులు లేకపోలేదన్నారు.పుణ్యాత్ముల్లాగా పనిచేసే ధర్మాత్ములు పేద ప్రజల పక్షాన ఆపద్బాంధవుల్లా నిలవాలనే ఆలోచన రావడం అధికారుల పట్ల ప్రజలు ఎప్పుడు గౌరవంగానే ఉండడానికిమూల సూత్రమన్నారు.కానీ అలాంటి అధికారులు నేటి కాలంలో మచ్చుకైన కనబడలేకపోతున్నారన్నారు.కాలికి పెడితే మెడకు మెడకు పెడితే కాలుకు పెట్టి తిప్పి తిప్పి చంపుతున్నారే తప్ప సకాలంలో పనులు చేయాలంటే ఏమాత్రం కుదరక సర్వనాశనం అయ్యేవరకు వేధిస్తూనే ఉన్నారన్నారు. అన్నీ సవ్యంగా ఉన్నాక అధికారులు సహాయపడడం పెద్ద గొప్పేమీ లేదన్నారు.నేటి పరిస్థితులను గమనిస్తుంటే అచ్చు గుద్దినట్లుగా దున్నపోతుకు గడ్డి వేసి బర్రెకు పాలు పిండినట్టు అధికారుల తీరు ఉన్నట్లుగా వర్ణించారు.వ్యక్తుల జీవితాలను నాశనం చేయాలంటే వ్యవస్థలు కుట్రలో మునిగితేలక తప్పదన్నారు.న్యాయస్థానాలు సైతం ప్రజా వ్యవస్థలను సామాన్య ప్రజలను రాజకీయ నాయకుల బత్తిల్లతో నాశనాలు చేసే స్థాయికి ఇంచుమించు చేరిపోయినట్లేనన్నారు.11 సంవత్సరాలలో దేశవ్యాప్తంగా న్యాయస్థానాల విలువలు పతాక స్థాయిలో పడిపోయాయని దానికి ప్రధాన కారణం రాజకీయ నాయకులేనన్నారు.కొంతవరకు న్యాయస్థానాలు ప్రభుత్వాలను గట్టిగా మందలిస్తుండడంతో నాయకులకు ఆమాత్రమైన కాస్త భయం ఏర్పడుతుందన్నారు.పదవులు ఉన్నప్పుడు ఒకలాగా పదవులు లేనప్పుడు మరోలాగా విశ్వ నటనలు ప్రదర్శించే నాయకులు అధికారులు దేశవ్యాప్తంగా ఉన్నారన్నారు.ఐక్యవేదికల పోరాటాలు అణచివేయబడడానికి బలమైన కారణాలు రాజకీయ శక్తుల ఆగడాలను ప్రభుత్వ శాఖల అవినీతి, అక్రమాలను ప్రశ్నించడమే నన్నారు.అంతుచిక్కని రాజకీయాలను అర్థం చేసుకోలేక ప్రజలు ఆగమవుతున్నారన్నారు ప్రజాస్వామ్యంలో ప్రజలకు పనులు కావడం లేదని , వేదన పడుతూ బాధలు పంచుకునే చరిత్రహీనతను తలపించేలాగా ప్రజలకు పనులు చేయనివ్వకుండా అడ్డుపడుతూ ఆటంకాలు సృష్టిస్తూ కాలయాపన చేస్తూ వెంటపడి వేధిస్తూ విసిగించి విసిగించి వేజారిపడేలా అధికార స్వభావం అజమాయిషి చేస్తుందన్నారు.పోరాటాలతో రాజీ పడలేని పేద ప్రజలు పనులవ్వక పస్తులు ఉండడమే గతిగా పెట్టుకొని చితికి చేరేవరకు వేదనుల రుంపులు మునిగి తేలుతూనే ఉన్నారన్నారు.

# కేంద్ర రాష్ట్రాల భాగస్వామ్యంతో క్లీన్ ఎనర్జీ

## ఉర్జామంథన్ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు

**న్యూఢిల్లీ,జూలై17(ఆర్ఎన్ఎ):**

భారతదేశ క్లీన్ ఎనర్జీ భవిష్యత్తును నడిపించడంలో కేంద్ర-రాష్ట్రాల పరస్పర సహకారం అవసరమని మంతరి శ్రీధర్ బాబు నొక్కి చెప్పారు. తెలంగాణ నాయకత్వాన్ని హైలైట్ చేస్తూ.. రాష్ట్ర క్లీన్, గ్రీన్ ఎనర్జీ పాలసీ 2025 కింద తీసుకున్న కీలకమైన చర్యలను వివరించారు. బయో ఇంధనాలు, కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ), సిటీ- గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ (సీజీడీ) నెట్వర్క్ లపై దృష్టి సారించి.. ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరిస్తున్నట్టు చెప్పారు. కేంద్ర ప్రభుత్వ పెట్రోలియం, సహజ వాయువు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని భారత మండపం ఉర్జామంథన్ కార్యక్రమంలో తెలంగాణ ప్రభుత్వ పరిశ్రమలు, ఐటీ-శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పాల్గొన్నారు. కేంద్ర మంత్రి హర్దీప్ సింగ్ పూరి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో భారతదేశ ఇంధన భద్రత, సహకార విధానాలపై చర్చ జరిగింది. దేశంలోని 22 రాష్ట్రాల నుంచి మంత్రులు హాజరై తమతమ అభిప్రాయాలను పంచుకున్నారు. తెలంగాణ ప్రభుత్వ తరఫున హాజరైన మంత్రి శ్రీధర్ బాబు ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం తరఫున శ్రీధర్ బాబు ప్రతిపాదనలు సమర్పించారు. హైదరాబాద్ నగరమే కాకుండా.. ద్వితీయ శ్రేణి పట్టణాలలో సీజీడీ నెట్వర్క్ లను వేగవంతం చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా సమానమైన ఇంధన లభ్యతను పెంచాలని మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు.సీఎన్జీ స్టేషన్ల సంఖ్యను పెంచాలి. భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్లో పెట్టుబడులను పెంచాలి. తద్వారా తెలంగాణలో పట్టణ, సెమీ-అర్బన్ పైప్డ్ గ్యాస్ మౌలిక సదుపాయాల విస్తరణకు వీలు కల్పించాలని శ్రీధర్ బాబు కేంద్రాన్ని కోరారు. పెరుగుతున్న పారిశ్రామిక, దేశీయ అవసరాలను తీర్చడానికి తెలంగాణలో సీఎన్జీ, ఎల్ఎన్జీ టెర్మినల్స్ను స్థాపించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సహ-నిధుల వినియోగాన్ని మంత్రి ప్రతిపాదించారు. తెలంగాణలో గణనీయమైన వ్యవసాయ వ్యర్థాల ఉత్పత్తిని ఉదహరిస్తూ.. రాష్ట్రంలో కంప్రెస్డ్ బయోగ్యాస్ (సీబీజీ) ఉత్పత్తి ఉపయోగించని సామర్థ్యాన్ని ఆయన వివరించారు. కేంద్ర ప్రభుత్వం వీటిలో పెట్టుబడి పెట్టాలని శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. సీబీజీ, వ్యర్థాల నుంచి శక్తి సాంకేతికతలు, వ్యవసాయ సంపన్న ప్రాంతాలలో కొత్త సీబీజీ యూనిట్లను ఏర్పాటు- చేయాలని అభిప్రాయపడ్డారు. సాటాట్, నేషనల్ గ్రీన్ హైడ్రోజన్ మిషన్ వంటి పథకాల కింద.. క్లీన్ ఇంధన సాంకేతిక పరిజ్ఞానాలను పెంపొందించడానికి ఎంఎస్ఎంఈలు, పరిశ్రమలకు ప్రోత్సాహకాలను అందించాలని మంత్రి వ్యాఖ్యానించారు. తూర్పు-పశ్చిమ గ్యాస్ పైప్లైన్ వెంబడి.. తెలంగాణ వ్యూహాత్మక స్థానాన్ని మంత్రి శ్రీధర్ బాబు హైలైట్ చేశారు. తక్కువ ఖర్చుతో గ్యాస్ ఆధారిత ఇంధన పారిశ్రామిక వినియోగాన్ని పెంచడానికి మౌలిక సదుపాయాలను విస్తరించడంలో కేంద్రం నేతృత్వంలోని మరిన్ని పెట్టు-బడులను ప్రతిపాదించారు. ఇంధన రంగంలో దేశంలో కీలక భాగస్వామిగా తెలంగాణ స్థిరమైన, సమగ్ర ఇంధన అభివృద్ధికి జాతీయ నమూనాగా మారడానికి రాష్ట్ర ప్రభుత్వం నిబద్ధతతో పని చేస్తోందని శ్రీధర్ బాబు పునరుద్ఘాటించారు.



# భూమి కుంభకోణం కేసు

## రాబర్ట్ వాద్రాపై ఇడి ఛార్జ్షీట్

**న్యూఢిల్లీ, జూలై17(జై భీమ్ న్యూస్):**



కాంగ్రెస్ నేత, ఎంపీ ప్రియాంకా వద్రా భర్త రాబర్ట్ వద్రాపై ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ ఛార్జిషీట్ దాఖలు చేసింది. 2008లో గురుగ్రామ్లోని శికోపుర్ ఏరియాలో జరిగిన ల్యాండ్ డీల్ కేసులో ఛార్జ్షీట్ దాఖలైంది. వద్రాకు చెందిన స్కైలైట్ హాస్పిటాలిటీ కంపెనీ సుమారు 3.53 ఎకరాల స్థలాన్ని కేవలం 7.5 కోట్లకు ఖరీదు చేసింది. అయితే ఆ భూమిని తర్వాత డీఎల్ఎఫ్ కంపెనీకి సుమారు 58 కోట్లకు అమ్మేసింది. ఎటువంటి డెవలప్మెంట్ చేపట్టకుండానే ఎక్కువ ధరకు ఆ భూమిని అమ్మేశారు. అయితే అక్రమ రీతిలో రాబర్ట్ వరద్రా సుమారు 50 కోట్లు లాభం పొందినట్లు ఈడీ ఆరోపించింది. ఈ కేసులో 18 గంటల పాటు రాబర్ట్ వద్రాను ఈడీ విచారించింది. హర్యానాలో హూడా నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో ఈ ల్యాండ్ డీల్ జరిగింది. అక్రమ అమ్మకంలో ఇతర రాజకీయ నేతలు కూడా ఉన్నారు. 2012లో అశోక్ ఖేమ్కా అనే అధికారి ఆ ల్యాండ్ ముటేషన్ను రద్దు చేయడంతో ఈ కేసు బయటకువచ్చింది.ఈ క్రమంలో రాబర్ట్ వాద్రాపై షికోపుర్ ల్యాండ్స్ వ్యవహారానికి సంబంధించి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ తాజాగా ఛార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసుకు సంబంధించి ఆయన్ను పలుమార్లు దర్యాప్తు సంస్థ విచారణకు పిలిపించి.. ప్రశ్నించింది. ఈ కేసుకు సంబంధించి 2018 సెప్టెంబర్లో వాద్రా పేరు ఎఫ్ఐఆర్లో నమోదైంది. ఆయనతోపాటు నాటి హరియాణా ముఖ్యమంత్రి భూపిందర్ సింగ్ హుడా, రియల్ ఎస్టేట్ సంస్థ డీఎల్ఎఫ్, ఓ ప్రాపర్టీ డీలర్ పేరును దీనిలో ప్రస్తావించారు. దీనిలో అవినీతి, ఫోర్జరీ చీటింగ్ తదితర నేరాలు నమోదయ్యాయి. మరోవైపు వాద్రా కుటుంబం మాత్రం మొదటి నుంచి ఈ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని కొట్టిపారేస్తూ వచ్చింది. కేసును ధైర్యంగా ఎదుర్కొంటానని ఒక సందర్భంలో రాబర్ట్ వాద్రా స్వయంగా వెల్లడించారు. తాను గాంధీ కుటుంబంలో భాగం కావడం వల్లే తనను లక్ష్యంగా చేసుకున్నారన్నారు. అదే తాను భాజపాలో చేరి ఉంటే పరిస్థితి మరోలా ఉండేదని నాడు పేర్కొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్లల్లో పారదర్శకత పాటించాలి


## అధికారులకు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాలు

**నల్లగొండ,జూలై17(జై భీమ్ న్యూస్):**

ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో జిల్లాస్థాయి మొదలుకుని గ్రామస్థాయి వరకు అధికారులు, సిబ్బంది పారదర్శకత పాటించాలని, ఎలాంటి విమర్శలు, ఆరోపణలకు తావు లేకుండా చూసుకోవాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. గురువారం దామరచర్ల ఎంపీడీఓ కార్యాలయాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. ఎంపీడీఓ, తాసీల్దార్, మండల ప్రత్యేక అధికారి, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై సమీక్షించారు. లబ్ధిదారులు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇండ్లు నిర్మించుకునేలా చూడాలన్నారు. ఇండ్లు నిర్మించుకున్న వారికి నిబంధనల మేరకు వివిధ స్థాయిల్లో చెల్లింపులు చేయాలని, ఇళ్ల నిర్మాణంలో విమర్శలు, ఆరోపణలకు ఆస్కారం ఇవ్వవద్దని చెప్పారు. లబ్ధిదారులు ఇంటి నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేసుకోవాలన్నారు. నిబంధనలకు లోబడి ఇల్లు నిర్మించుకున్న వారికి మాత్రమే బిల్లుల చెల్లింపు జరుగుతుందన్నారు. ఈ విషయంలో లబ్ధిదారులు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల ఇన్చార్జి అదనపు కలెక్టర్ నారాయణ అమిత్, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, మండల ప్రత్యేక అధికారి, డీసీఓ పత్యా నాయక్, తాసీల్దార్ జావహర్లాల్ పాల్గొన్నారు.

# బ్యాంకుల్లో ఏఐ - డిజిటల్ అరెస్టులు అరికట్టేలా ప్రణాళికలు

## డిజిటల్ అరెస్టులను అరికట్టేలా ప్రత్యేక వ్యవస్థ - భావోద్వేగాలనూ పసిగట్టేలా ప్రోగ్రామింగ్




**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

డిజిటల్ అరెస్టుల పేరుతో ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తూ నేరగాళ్లు అందిన కాడికి దోచేస్తున్నారు. సాంకేతికతను ఉపయోగించి కృత్రిమ మేధ సాయంతో వీరి ఆగడాలు అడ్డుకునేలా నగర పోలీసులు ప్రణాళిక సిద్ధం చేశారు. నేరగాళ్లు చెప్పిన ఖాతాలకు నగదు బదిలీ చేసేందుకు బాధితులు బ్యాంకులకు వెళ్తున్నందున అక్కడే ప్రత్యేక వ్యవస్థ పెట్టనున్నారు. ఇందుకు ఐటీ నిపుణులతో సాంకేతికతను అభివృద్ధి చేయిస్తున్నారు. త్వరలో ఈ వ్యవస్థ దరి చేరనుంది.

**నిన్నటి వరకు సిబ్బంది చొరవ...**

నగదు బదిలీ చేసేందుకు వచ్చే వారిని ఇప్పటి వరకు బ్యాంకు సిబ్బందే వివరాలు అడుగుతున్నారు. ముఖ్యంగా ఇతర రాష్ట్రాలకు పెద్దమొత్తంలో నగదు బదిలీ చేసే వారిని గుర్తించి ప్రశ్నిస్తున్నారు. ఎవరికి పంపిస్తున్నారు? ఎందుకు బదిలీ చేస్తున్నారని? వివరాలు ఆరా తీస్తున్నారు. దీనికి బదులుగా బాధితుడు నేరుగా బ్యాంకుకు వచ్చాక అక్కడ ఉండే ఫోన్ వద్దకు వెళ్లాలి.

**భావోద్వేగాలను పసిగట్టేలా...**

అక్కడ ఏఐతో రూపొందించిన చాట్బాట్ ప్రశ్నలు అడుగుతుంది. నగదు పంపాల్సిన బ్రాంచి ఐఎఫ్ఎస్సీ ఏంటి? ఏ అవసరానికి పంపుతున్నారు? డబ్బు కోసం ఎవరైనా ఒత్తిడి చేస్తున్నారా? ఏదైనా ఆపదలో ఉన్నారా? అని అడుగుతుంది. బాధితుడి భావోద్వేగాలనూ పసిగట్టేలా ప్రోగ్రామింగ్ రూపొందిస్తున్నారు. ప్రశ్నలు పూర్తయ్యాక బాధితుడి సమాధానాల మేరకు స్కోర్ ఇస్తుంది. ఆ వివరాలతో క్లర్క్ వద్దకు ప్రింట్ వస్తుంది. ఈ మేరకు అవసరమైతే ఖాతాదారుడికి కౌన్సెలింగ్ చేసి నిజంగా డిజిటల్ అరెస్టు బారిన పడితే లావాదేవీ జరగకుండా చూస్తారు.

**బ్యాంకర్లే కీలకం...**

ఈ ఏడాది ఇప్పటికి 6 డిజిటల్ కేసులు నమోదయ్యాయి. నిరుడు 19 ఎఫ్ఐఆర్లు రిజిస్టరయ్యాయి. ఈ తరహా నేరాలపై విస్తృత ప్రచారంతో 68 మంది మోసగాళ్ల నుంచి తప్పించుకున్నారు. వీటికి పూర్తిగా అడ్డుకట్ట వేయడంలో బ్యాంకర్లే కీలకం. ఇప్పటికి పోలీసులు మూడుసార్లు బ్యాంకర్లతో సమావేశాలు పెట్టారు. అన్ని బ్యాంకుల్లో డిజిటల్ అరెస్టు, పెట్టుబడి పేరుతో మోసాలు, తదితర నేరాల ఫ్లెక్సీలు, గోడపత్రాలు ప్రదర్శించాలి. ఎవరైనా ఆర్టీజీఎస్తో రూ.2 లక్షల కంటే ఎక్కువ మొత్తాన్ని పొదుపు ఖాతా నుంచి కరెంటు ఖాతాకు బదిలీ చేస్తే ఖాతాదారును ప్రశ్నించి అప్రమత్తం చేయాలి. ఈప్రక్రియ కొన్నాళ్లు బాగానే నడిచినా ఇటీవల పూర్తిగా సాగడం లేదు. లోపాలను అధిగమిస్తేనే మోసాలను నియంత్రించే వీలుంది.

**ఐపీ చిరునామాలు దొరక్కుండా మాస్కులు**

డిజిటల్ అరెస్టు పేరుతో ఫోన్ కాల్స్ చేసేవారు భారత్లోని సిమ్లను వాడుతున్నట్లు తేలింది. ఇక్కడి సిమ్లను వారి ఏజెంట్ల ద్వారా యాక్టివేట్ చేయించి వాట్సాప్తో కనెక్ట్ అవుతున్నారు. తర్వాత ఆ నెంబర్లతో ఫోన్లు చేస్తూ నేరం చేశావనీ, అరెస్టు చేస్తున్నామని భయపెడుతున్నారు. ఈ ఏడాది ఇప్పటికి 210 నెంబర్ల నుంచి ఫోన్లు వచ్చినట్లు గుర్తించారు. వీటిని రకరకాల ఫోన్లలో వేసి మార్చి చేస్తున్నారు. సుమారు 1,210 ఐఎంఈఐ నెంబర్లను గుర్తించారు. నెంబర్లు కూడా తెలియకుండా వీపీఎన్ (వర్చువల్ ప్రైవేట్ నెట్వర్క్) ద్వారా బెదిరిస్తున్నారు. వీటి ఐపీ చిరునామాలు దొరక్కుండా మాస్క్ వేస్తున్నారు. ఎక్కువగా కంబోడియా, టాంజానియా, మలేషియా, సింగపూర్ నుంచి కాల్స్ వస్తున్నాయి.

# స్కూల్ బస్ - ఆర్టీసీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ తనిఖీలు చేసిన ట్రాఫిక్ పోలీసులు




**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు వరంగల్ ట్రాఫిక్ ఏసిపి సత్యనారాయణ ఆధ్వర్యంలో గురువారం ఫాతిమా సెంటర్లో ముందస్తు రోడ్డు ప్రమాదాల నివారణలో భాగంగా ఆర్టీసీ, స్కూల్ బస్సు డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ ప్రైవేటు స్కూల్ యాజమాన్యం తప్పనిసరిగా స్కూల్ బస్సు నడిపే డ్రైవర్లను వారు తాగి ఉన్నారా లేదా అని పరీక్షించాలని, అలాగే ఆర్టీసీ యాజమాన్యం సైతం బస్సు డ్రైవర్లను కూడా తప్పనిసరిగా రోజువారి తనిఖీలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని. ఇటీవల కాలంలో అధిక శాతం మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా వాహనదారులు రోడ్డు ప్రమాదాలకు గురై మరణిస్తున్నారని. ముఖ్యంగా భారీ వాహనదారులు మద్యం సేవించి వాహనం నడపడం ద్వారా మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని. ఇలాంటి ప్రమాదాల నివారణకై స్కూల్ బస్సు, ఆర్టీసీ డ్రైవర్లకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించడం జరిగిందని ఏసీపీ తెలిపారు. ఈ తనిఖీల్లో కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ వెంకన్న తో పాటు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.



# సంపాదకీయం

## హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష !

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్లు అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళు అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్చా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొఫెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్చనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్ములా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది.? తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్చనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహించినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

## వాహనాల వేలం.. ప్రభుత్వం నకు తొమ్మిది లక్షల డెబ్బై రెండు వేల ఆదాయం

**గూడూరు, జై భీమ్ న్యూస్**



మహబూబాబాద్ జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి బి కిరణ్ ఆధ్వర్యంలో గూడూరు మండలంలోని వాహనాలకు బహిరంగ వేలం నిర్వహించడం జరిగింది. ఈ వాహనాల బహిరంగ వేలంలో ప్రభుత్వానికి అమ్మకం ద్వారా తొమ్మిది లక్షల 72వేల 628 628 రూపాయలు ప్రభుత్వానికి రాబడి రావడం జరిగింది. ఈ బహిరంగ వేలం కార్యక్రమంలో గూడూరు, చెన్నారావు పేట, నర్సంపేట, వర్ధన్నపేట, మహబూబాబాద్ కి చెందిన సుమారు 70 మంది వ్యక్తులు పాల్గొని బహిరంగ వేలం కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ఎక్సైజ్ సూపరింటెండెంట్, బి కిరణ్, గూడూరు సిఐ ఎన్. బిక్షపతి ఎస్సై రాజేశ్వరి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన రైల్వే జీఎం సంజయ్ కుమార్ శ్రీవాస్తవ

**హన్మకొండ జిల్లా(కాజీపేట) జై భీమ్ న్యూస్**

కాజీపేట్ లోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించిన దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ దక్షిణ – మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ డివిజన్‌లోని రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్, కాజీపేట్ ను గురువారం అనగా జులై 17, 2025న తనిఖీ చేశారు. ఈ తనిఖీలో సికింద్రాబాద్ డివిజన్‌లోని డివిజనల్ రైల్వే మేనేజర్ భరతేష్ కుమార్ జైన్, ఇతర ఉన్నతాధికారులు ఆయన వెంట ఉన్నారు. సంజయ్ కుమార్ శ్రీవాస్తవ కాజీపేటలో నూతన రైల్వే మ్యానుఫ్యాక్చరింగ్ యూనిట్ కోసం జరుగుతున్న నిర్మాణ పనులను సవివరంగా పరిశీలించారు. సంబందిత అధికారులు పనుల పురోగతిపై సమగ్ర నివేదికను జనరల్ మేనేజర్ కి వివరించారు. ప్రాజెక్ట్‌ను త్వరితగతిన పూర్తి చేసేలా పనులను మరింత వేగవంతంగా కొనసాగించాలని జనరల్ మేనేజర్ డివిజన్ అధికారులకు సూచించారు. జనరల్ మేనేజర్ నిర్మాణ స్థలంలో భద్రతా అంశాలను కూడా పరిశీలిస్తూ అన్ని భద్రతా మార్గదర్శకాలు మరియు విధానాలు తప్పకుండా పాటించేలా సూపర్ వైజర్లు, అధికారులు నిర్ధారించుకోవాలని






తెలియజేసారు. తదనతరం అక్కడ హాజరైన మీడియా ప్రతినిధులతో సంభాషిస్తూ దక్షిణ హోమధ్య రైల్వే చేపడుతున్న అభివృద్ధి ప్రణాళికలను వారికి వివరించారు. ముందుగా, సంజయ్ కుమార్ శ్రీవాస్తవ సికింద్రాబాద్ నుండి కాజీపేట సెక్షన్ వరకు నిర్వహించిన రియర్ విండో తనిఖీలో ట్రాక్‌లు, సిగ్నలింగ్ వ్యవస్థల భద్రతా అంశాలను పరిశీలించారు. ఇంకా, ఆయన యాదాద్రి, జనగాం రైల్వే స్టేషన్‌లను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అమృత్ భారత్ స్టేషన్ పథకంలో భాగంగా స్టేషన్లలో చేపట్టిన పునరాభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. తరువాత, జనరల్ మేనేజర్ కాజీపేటలోని కాకతీయ రన్నింగ్ రూమ్‌ను తనిఖీ చేసి, సిబ్బందికి అందుతున్న సౌకర్యాల గురించి లోకో పైలెట్లతో సంభాషించారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ఆయన మొక్కను నాటారు. జనరల్ మేనేజర్ కాజీపేట రైల్వే స్టేషన్‌ను క్షుణ్ణంగా చేసిన తనిఖీలో ఆయన ప్రయాణీకుల సౌకర్యాలను సమీక్షించారు మరియు సర్క్యులేటింగ్ ప్రాంతాన్ని పరిశీలించారు. కాజీపేటలోని సిబ్బంది లాబీ, రిలే గదిని కూడా ఆయన పరిశీలించారు. కాజీపేటలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ ను కలిసి, తన ప్రాంతానికి సంబంధించిన రైలు అభివృద్ధి ప్రణాళికలకు సంబంధించిన విజ్ఞాపనను సమర్పించారు. ఈ తనిఖీ సమయంలో జనరల్ మేనేజర్ వివిధ ప్రజా ప్రతినిధుల నుండి కూడా విజ్ఞాపనలను స్వీకరించారు.

## నకిలీ జర్నలిస్టుల పేరుతో దోపిడీ

**శివరాజ్ కె ఎన్ తీవ్రమైన ఆరోపణ**




**బెంగళూరు, జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరులోని ప్రెస్ క్లబ్‌లో ప్రపంచ నాయకుడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేన (రి) నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆ సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ శివరాజ్ కె.ఎన్., ధనంజయ్ మరియు అంజుతో సహా సంస్థ నాయకులు కలిసి విలేకరులతో మాట్లాడారు. ఈ సందర్భంగా శివరాజ్ మాట్లాడుతూ 'ఎకె న్యూస్' అనే నకిలీ మీడియా సంస్థ పేరుతో పనిచేస్తున్న ఆత్మానంద్ మరియు కృష్ణగౌడ, అమృత జయరామ్ మరియు నవీన్‌లపై ఆయన తీవ్రమైన ఆరోపణలు చేశారు. ఆరోపణల ప్రకారం, ఈ ముగ్గురు పోలీసులు మరియు ప్రభుత్వ అధికారులు హనీ-ట్రాపింగ్, మరణ బెదిరింపులు, అక్రమ డబ్బు వసూలు మరియు తప్పుడు కేసులు నమోదు చేయడం ద్వారా వివిధ ప్రైవేట్ వ్యక్తులను బ్లాక్‌మెయిల్ చేయడం వంటి చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు. వారు "జర్నలిస్ట్" పదవిని చట్టవిరుద్ధంగా దుర్వినియోగం చేస్తున్నారు మరియు వివిధ పోలీస్ స్టేషన్లలో నకిలీ పత్రాల ఆధారంగా తప్పుడు ఆరోపణలతో అనేక మంది ప్రభుత్వ ఉద్యోగులపై ఫిర్యాదులు చేస్తున్నారు. 'గో రక్షణ', 'సామాజిక న్యాయం' మరియు ఇతర భావోద్వేగ సమస్యలను తెరపైకి తీసుకురావడం ద్వారా వారు ప్రజలను గందరగోళానికి గురిచేస్తున్నారని విలేకరుల సమావేశంలో తెలిపారు. ఈ ముగ్గురు నిందితులపై ఆత్మానంద్‌పై పదికి పైగా కేసులు, అమృత జయరామ్‌పై నాలుగు, నవీన్‌పై అనేక కేసులు ఉన్నాయని సమాచారం. వారు అనేక మంది ప్రభుత్వ అధికారులు మరియు ప్రైవేట్ వ్యాపారవేత్తలపై తప్పుడు ఆరోపణలు చేశారు మరియు అత్యాచారం, హత్యాయత్నం, లంచం, గో రక్షణ పేరుతో దోపిడీ వంటి అభియోగాలు నమోదు చేయబడ్డాయి.

**ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్..**

డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సేన నాయకులు ఈ నకిలీ జర్నలిస్టులపై కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత విభాగాలను అభ్యర్థించారు. ఇటువంటి నకిలీ జర్నలిస్టుల వల్ల ప్రజలు మరియు అధికారులు బాధపడుతున్నందున వెంటనే చర్యలు తీసుకోవాలని విలేకరుల సమావేశంలో డిమాండ్ చేశారు.

## ఉచిత విద్యుత్ కోసం కొత్త రేషన్ కార్డుదారులు ఇలా చేయండి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 'గృహజ్యోతి' పథకం కింద ప్రతి కుటుంబానికి నెలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తోంది. అయితే కొత్తగా రేషన్ కార్డులు పొందినవారు ఈ పథకాన్ని పొందేందుకు విద్యుత్ బిల్లులోని కస్టమర్ ఐడీకి ఆధార్ కార్డును అనుసంధానం చేసి అధికారిక వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు పత్రాన్ని డౌన్‌లోడ్ చేసి నింపాలి. తర్వాత స్థానిక మున్సిపల్ కార్యాలయాల్లో పట్టణ ప్రాంతాలు, గ్రామ పంచాయతీ కేంద్రాల్లోని అధికారులకు దాన్ని సమర్పించాలి.




## బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుంది

**గత 10 సంవత్సరాల బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క కొత్త రేషన్ కార్డు ఇవ్వలేదు**

**పరకాల టౌన్, పరకాల,నడికూడ మండలాలకు చెందిన లబ్ధిదారులకు రేషన్ కార్డులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి**





**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

గురువారం పరకాల పట్టణ కేంద్రంలోని వేల్లంపల్లి రోడ్ యందు మహాదేవ కన్వెన్షన్ హాల్లో నిర్వహించిన పరకాల టౌన్, మండల్, నడి కూడా మండలాల పరిధిలోని గ్రామాలలో పేద ప్రజలకు నూతన రేషన్ కార్డులను హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరిష్ తో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గత పది సంవత్సరాల కాలంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అందిన కాడికి దోచుకుందని, అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో ప్రతి పేద కుటుంబానికి చేయూతనందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. జూలై 14వ తేదీన తుంగతుర్తి నియోజకవర్గంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం జరిగింది అన్నారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వంలో కొత్త కార్డులు ఇవ్వకపోవా, పాత కార్డులను రద్దు చేశారన్నారు.అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. ప్రజల సంక్షేమానికి నా మొదటి ప్రాధాన్యత అని, కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేయడం చాలా సంతోషకరంగా ఉందన్నారు.పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, సీఎంఆర్ఎఫ్, కళ్యాణ లక్ష్మి పథకాలను మంజూరు చేస్తున్నామని అన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందాలి అనే ఉద్దేశంతోనే సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు.

## సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

**ఆకట్టుకున్న ఊరేగింపు..డప్పు విన్యాసాలు**

**హైదరాబాద్,జూలై17(జై భీమ్ న్యూస్):**

డా.బి.ఆర్.అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ– ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. సచివాలయం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివాలయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొనసాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోసియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ– అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

## జాతీయ వడ్డెర సంఘం నూతన అధ్యక్షులుగా ఎన్నికైన పీట్ల శ్రీధర్ ని సన్మానించిన దండుగుల స్వామి

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



జాతీయ వడ్డెర సంఘం నూతన జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన పీట్ల శ్రీధర్ ని సన్మానించిన దండుగుల స్వామి. హైదరాబాద్ బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో శ్రీధర్ ని ఘనంగా సన్మానిస్తూ స్వామి మాట్లాడుతూ వడ్డెర్లనే ఎస్టి జాబితాలో చేర్చాలని జాతీయ స్థాయిలో పోరాటాలను సాగించి .. సాధించుకోవాలన్నారు... రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వడ్డెరను గుర్తించి సీట్ల కేటాయించాలన్నారు.. మనలో ఐకమత్యం పెరిగినాడే రాజకీయ ఫలితాలు వస్తాయన్నారు.

## టైలరింగ్ శిక్షణ వలన మహిళలకు ఉపాధి అవకాశాలు

**హనుమకొండ జిల్లా న్యాయ సేవాసాధికారత సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి క్షమా దేశ్ పాండే**






**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

ఎస్ఎంఎస్ సాంఘిక సేవా సంస్థ హనుమకొండ ఆధ్వర్యంలో హాసన్ పర్తి మండలం వంగపాడు గ్రామంలో నిరుపేద మహిళలకు ఉచిత కుట్టి శిక్షణా కార్యక్రమాన్ని సంస్థ డైరెక్టర్ సిస్టర్ సహాయ అధ్యక్షతన రెండో డివిజన్ కార్పొరేటర్ రవి నాయక్ తో కలిసి క్షమాదేష్ పాండే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో హాజరైన మహిళలను ఉద్దేశించి తాను మాట్లాడుతూ వరంగల్ జిల్లాలో టెక్స్టైల్స్ వస్త్ర పరిశ్రమ అనేది ప్రాముఖ్యంగా అభివృద్ధి చెందుతుందని మరియు అందరికీ వ్యాపారానికి అనుగుణంగా అందుబాటులో ఉందని కావున మహిళలకు టైలరింగ్ శిక్షణ ఇప్పించడం వలన టెక్స్టైల్స్ పార్కుల్లో ఉద్యోగ అవకాశాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలు కూడా మెరుగ్గా లభిస్తాయని కాబట్టి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని హాజరైన మహిళలకు సూచించారు. కార్పొరేటర్ రవి నాయక్ మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా నైపుణ్య శిక్షణలకు తోడ్పాటు అందిస్తామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమం నందు సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ ట్రిబ్యునల్ హనుమకొండ సభ్యులు డాక్టర్ అనిత రెడ్డి మాట్లాడుతూ మహిళలు వారు ఎదుర్కొంటున్న సమస్యలను, పేదరికాన్ని ఎదుర్కోవడానికి ఇటువంటి నైపుణ్య శిక్షణ వారిలో ఎంతో ఆత్మస్థైర్యాన్ని అందించడమే కాకుండా ఆర్థిక పురోగతికి ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో నందు ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు కో ఆర్డినేటర్లు బత్తుల కరుణ, ఎర్ర శ్రీకాంత్ ఫీల్డ్ కోఆర్డినేటర్లు ఈసంపల్లి సుదర్శన్ ట్రైనర్ లత మెడికల్ ఆఫీసర్ రవళితో పాటు దాదాపు 30 మంది నిరుపేద మహిళలు కౌమార బాలికలు పాల్గొన్నారు

## ఆస్ట్రిచ్ పక్షిని దత్తత తీసుకున్న వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

హనుమకొండలోని కాకతీయ జూలాజికల్ పార్కులో జంతువుల దత్తత పథకంలో భాగంగా ఒక ఆస్ట్రిచ్ పక్షిని వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి 6 నెలలు దత్తత తీసుకొన్నారు. ఈ సందర్బంగా ఈరోజు జూ పార్క్ కి వెళ్లి ఆస్ట్రిచ్ పక్షి సంరక్షణ, పోషణ కోసం 60,000/- రూపాయల చెక్కును జూ ఫారెస్ట్ రేంజ్ అధికారిని శ్రీమతి మయూరి రెడ్డికి అందించారు.



# ప్రజల్లో హెచ్ఐవి నియంత్రణ అవగాహనకు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు అంగన్వాడీ టీచర్లు ఉండాలి






**డాక్టర్. ఏ. అప్పయ్య డిఎంహెచ్ఓ**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశములతో జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, హనుమకొండ ఆద్వర్యంలో అంగన్వాడీ టీచర్ల మరియు సూపర్ వైసర్ల కుగురువారం కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అడిష్ నల్ డిఎంహెచ్ఓ డాక్టర్. టి. మదన్ మోహన్ రావు అధ్యక్షతన నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ డాక్టర్.ఏ. అప్పయ్య, జిల్లా సంక్షేమ అధికారి జే. జయంతి ముఖ్య అతిథులగా హాజరయ్యారు. ఈ సంధర్భంగా డాక్టర్. ఏ. అప్పయ్య మాట్లాడుతూ హెచ్ఐవి ఇన్ఫెక్షన్లు తగ్గడానికి ప్రజల్లో అవగాహన కల్పించడంలో వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందితో పాటు అంగన్వాడీ టీచర్లు కూడా ముందు ఉండాలన్నారు. హెచ్ఐవి గురించి గురువారం శిక్షణలో నేర్చుకున్న అన్ని విషయాలను క్షేత్ర స్థాయిలో జరిగే అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించే సమావేశాలు, ఐకేపీ, మెప్మా, సభ్యులతో, కిశోర బాలికలకు నిర్వహించే సమావేశాలలో తెలియ చేయాలన్నారు. ముఖ్యంగా యువతను లక్ష్యంగా చేసుకోవాలని అలాగే గర్భిణీ స్త్రీలు 3వ నెల, 9వ నెలలో హెచ్ఐవిం పరీక్ష తప్పని సరిగా చేసుకునేలా చూడాలన్నారు. హై రిస్క్ గ్రూప్ కు చెందిన వారిలో లైంగిక సంబ%శీ%దిత వ్యాధులు, పునరుత్పత్తి అవయవాలకు వ్యాపించే వ్యాధులు గురించి అవగాహన కలిగించి వాటిని తగ్గించడానికి కృషి చేయాలన్నారు. హెచ్ఐవి తో బాధపడుతున్న వారి పట్ల వివక్షత తొలగించడానికి కృషి చేయాలన్నారు. జిల్లా సంక్షేమ అధికారి జే.జయంతి మాట్లాడుతూ శిశువులకు, కిశోర బాలికలు, తల్లులకు సంబధించిన పోషకాహారం, ఆరోగ్యం అందించే విషయంలో కలసి పని చేస్తున్నట్లుగానే హెచ్ఐవ్ని అవగాహన, నియంత్రణలో కలసి పని చేస్తూ ఇన్ఫెక్షన్ లు మరియు ఎయిడ్స్ బాధితుల మరణాలను తగ్గించాలన్నారు. సెక్టోరల్ మీటింగ్ లలో వి.హెచ్.ఎన్.డి లలో ఈ విషయాలపై అవగాహన కలిగించాలన్నారు. అడిషనల్ డిఎంహెచ్ఓ డాక్టర్. టి. మదన్ మోహన్ రావు మాట్లాడుతూ జిల్లాలో హెచ్ఐవి స్థితిని, హై రిస్క్ గ్రూప్ ల గురించి, జిల్లాలో ప్రభుత్వ, స్వచ్ఛంధ సంస్థల భాగస్వామ్యంతో చేపడుతున్న కార్యక్రమాలను వివరించారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ సంస్థ మేనేజర్ స్వప్న మాధురి, జిల్లా ఐసీటీసీ సూపర్ వైసర్ ఏ. రామకృష్ణ, హెచ్ఐవిరీ, సంక్ర%శీ%మించే విధానం, టెస్టింగ్, ట్రీట్మెంట్, తల్లుల నుండి బిడ్డకు రాకుండా తీసుకోవలసిన జాగ్రత్తలు, అపోహాలు, జిల్లాలో అందుబాటులో ఉన్న పరీక్ష కేంద్రాలు , చికిత్స విధానం తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించి సందేహాలను నివృత్తి చేయడం జరిగింది. అంటి హ్యూమన్ ట్రాఫికింగ్ విభాగం ఇన్స్పెక్టర్ జే.శ్యామ్ సుందర్ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాకు సంబ%శీ%ధించి సెక్స్ ట్రాఫికింగ్, లేబర్ ట్రాఫికింగ్, చైల్డ్ ట్రాఫికింగ్, ఆర్గాన్ ట్రాఫికింగ్ అలాగే సోషల్ మీడియా ప్రభావాన్ని గురించి వివరించారు. సెక్స్ ట్రాఫికింగ్ గురైన వారిలో హెచ్ఐవిలో వారిన బాడే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎ.హెచ్.టి.యూ ఇన్స్పెక్టర్ జే. శ్యామ్ సుందర్, డిఎపిసియూ మేనేజర్ స్వప్న మాధురి, జిల్లా మాస్ మీడియా అధికారి. వి. అశోక్ రెడ్డి, సీడీపీఓలు విశ్వజ, స్వాతి, జిల్లా ఐసీటీసీ సూపర్ వైసర్ రామకృష్ణ, డిడిఎం కమలాకర్, డిస్ట్రిక్ట్ కమ్యూనిటీ కొ ఆర్డినేటర్ తేజస్వి, సంపూర్ణ సురక్ష కేంద్రం, మొబైల్ టెస్టింగ్, ఆర్.డి.ఎం.ఎం సిబ్బంది, ఐసీటీసీ కౌన్సిలర్ లు పాల్గొన్నారు.

# భద్రతపై మహిళలకు భరోసా కల్పించడం కోసం షీ టీం ఏర్పాటు






**వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

నర్సంపేట డివిజన్ పరిధిలోని మహిళలు, విధ్యార్థునులకు భద్రతపై భరోసా కల్పించడంలో భాగంగా నర్సంపేటలో ఏర్పాటు చేయడం జరిగిందని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. నర్సంపేట డివిజన్ పరిధిలో మహిళల భద్రత కోసం నర్సంపేట పట్టణ కేంద్రంలో పోలీస్ సిబ్బంది నివాస సముదాల ప్రాంగణంలో నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం కార్యాలయాన్ని వరంగల్ లాంఛనంగా ప్రారంభించగా. నర్సంపేట షీ టీం విభాగం తొలి ఎస్.ఐగా నియమించబడిన స్వాతిని పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్బంగా నర్సంపేట నూతనంగా ఏర్పాటు చేసిన షీ టీం విభాగం నిర్వహించాల్సిసన విధులపై షీ టీం ఏసిపి సదయ్య పోలీస్ కమిషనర్కు వివరించగా, మహిళ, కాలేజీ,పాఠశాల విద్యార్థునుల భద్రత కోసం షీ టీం తరుపున కాలేజీ విద్యార్థునులు అకతాయిల నుండి తమకు తాము రక్షించుకొనేందుగాను షీ టీం ఆధ్వర్యంలో సెల్ఫ్ డిఫేన్స్లో భాగం విద్యార్థునులకు మార్షల్ ఆర్ట్సలో శిక్షణ అందించాలని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మీడియాతో మాట్లాడుతూ వేగంగా అభివృద్ధి చెందుతున్న నర్సంపేట పట్టణంలో పదుల సంఖ్యల ఉన్నత విద్యకు సంబంధించిన కళాశాలతో పాటు, చుట్టు ప్రక్కల ప్రాంతాల నుండి మహిళలు పెద్ద సంఖ్యలో వివిధ అవసరాల కొసం నర్సంపేట నగరానికి వచ్చి పోయే మహిళలతో పాటు స్థానిక మహిళలు, విద్యార్థునులకు భద్రత కల్పించడం కోసమే నర్సంపేటలో షీ టీం విభాగాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ప్రస్తుతం మూడు షీ టీంలు పనిచేస్తున్నాయని. ఎవరైన ఆకతాయిలు మహిళలను వేధించిన, ల్కెంగిక వేధింపులు గురిచేసిన తక్షణమే నర్సంపేట టీం విభాగం ఫోన్ నంబర్ 8712552326 సమాచారం అందించాల్సి వుంటుందని. నర్సంపేటలో ఏర్పాటు చేసినట్లే రాబోవు రోజుల్లో జనగామ జిల్లా కేంద్రంలోను షీ టీంను ఎర్పాటు చేయడం జరుగుతుందని. అదే విధంగా అవకాశాన్ని బట్టి వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మరిన్ని షీ టీం బృందాలను ఎర్పాటు చేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమములో ఈస్ట్జోన్ డిసిపి అంకిత్ కుమార్, నర్సంపేట,షీ టీం ఏసిపిలు రవీందర్ రెడ్డి, సదయ్య, వరంగల్ పోలీస్ కమిషనరేట్ షీ టీం ఇన్స్పెక్టర్ సుజాత, నర్సంపేట ఇన్స్పెక్టర్ రఘు, దుగ్గొండి సర్కిల్ ఇన్స్పెక్టర్ సాయిరమణ, నర్సంపేట డివిజన్ ఎస్.ఐలు ఇతర పోలీస్సిబ్బంది, విద్యార్థులు పాల్గోన్నారు.

**నర్సంపేట, ఖానాపూర్, దుగ్గొండి పోలీస్ స్టేషన్లను సందర్శించిన సీపీ..**

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం నర్సంపేట డివిజన్ పరిధిలోని నర్సంపేట,దుగ్గొండి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్లతో పాటు, నర్సంపేట ఏసిపి, దుగ్గొండి సర్కిల్ పోలీస్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్బంగా స్టేషన్ అధికారులు పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ పనీతీరూ, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారిని అడిగి తెలుసుకున్నారు.

# ఎంఎస్ త్యాగీనీ సన్మానించిన జంగా

**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**



ఇటీవల జరిగిన కోకో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎన్నికలలో కేకేఎఫ్ఐ చైర్మన్ గా ఎన్నికైన ఎంఎస్ త్యాగీని ఘనంగా సన్మానించిన తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మన్, ఖో ఖో ఫెడరేషన్ అఫ్ ఇండియా ఎథిక్స్ కమిషన్ కన్వినర్ జంగా రాఘవరెడ్డి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్యాగి, మిట్టల్ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఖో ఖో క్రీడాలో ఎన్నో అనూష మార్పులు జరిగి అంతర్జాతీయ ప్రముఖ ప్రమాణాలకు అనుగుణంగా మట్టి నుండి మ్యాట్ వరకు ఎదిగి ఎన్నో అద్భుతాలను సృష్టిస్తూ ఇటీవలే మొదటి ప్రపంచ కప్ సైతం అద్భుతంగా నిర్వహించారని కొనియా కొనియాడారు. అలాగే జంగా రాఘవరెడ్డి జాతీయ స్థాయి ఎథిక్స్ కమిషన్ కన్వీనర్ ఎన్నికకు సహకరించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. హైదరాబాదులోని పరిశ్రమ భవన్ లో జరిగిన ఈ కార్యక్రమంలో తెలంగాణ ఖో ఖో సంఘం ప్రధాన కార్యదర్శి నాతి కృష్ణమూర్తి, కోశాధికారి జీ ఏ విలియం అలాగే వరంగల్, కరీంనగర్, హైదరాబాద్,పెద్దపల్లి, నిజామాబాద్ జిల్లాల ప్రధాన కార్యదర్శులు తోట శ్యాంప్రసాద్, వై మహేందర్ రావు, ఏ పోచప్ప, మహమ్మద్ అతిక్ ఉల్లా, వేల్పుల కుమారస్వామి, ఖో ఖో సంఘం రాష్ట్ర, వివిధ జిల్లాల బాద్యులు, సీనియర్ క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ పాఠశాల యూనివర్సిటీకే తలమానికం

**కె.యూ ఐక్య కార్యాచరణ సమితి**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాల కాకతీయ యూనివర్సిటీలో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ పాఠశాల యూనివర్సిటీకే తలమానికం అని కెయూ ఐక్య కార్యాచరణ సమితి నాయకులు అన్నారు. గురువారం దూరవిద్య కేంద్రంలోని జాఫర్ నిజాం సెమినార్ హాల్ లో వివిధ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో పరిశోధక విద్యార్థి నాయకులు మహమ్మద్ పాషా అధ్యక్షతన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ విద్యార్థి సంఘాల ప్రతినిధులు హాజరై అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అంతర్జాతీయ ప్రమాణాలతో తీసుకువస్తున్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల యూనివర్సిటీకి అనుకుని ఉన్న ప్రస్తుతం ఖాళీ చేసిన సి.ఆర్.పి.ఫ్ క్యాంప్ కార్యాలయం 9 ఎకరాల విస్తీర్ణంలో అదే విధంగా దాని పక్కన యూనివర్సిటీ అనుమతి లేకుండా 3 ఎకరాల్లో నిర్మించిన శుభం గార్డెన్ ను తీసివేసి మొత్తం 12 ఎకరాల విస్తీర్ణంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మిస్తే అది యూనివర్సిటీకే తలమానికం అవుతుందని అన్నారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాల వల్ల పేద మధ్య తరగతి పిల్లలకు ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ పిల్లలకు విద్య అందుతుందని దాని ద్వారా పూలే అంబేద్కర్ ఆశయాలను మనం నెరవేర్చిన వాళ్ళం అవుతామని అన్నారు. గత 9యేండ్ల పాలనలో యూనివర్సిటీలో టీచింగ్ నాన్ టీచింగ్ ఉద్యోగాలు నింపకుండా యూనివర్సిటీలకు నిధులు ఇవ్వకుండా యూనివర్సిటీలను మరియు ఉన్నత విద్యను భ్రష్టు పట్టించిందే బి.ఆర్.యస్ ప్రభుత్వమని ఇప్పుడు ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించవద్దని అడ్డుకోవడం సిగ్గుచేటని అన్నారు. వారి తొమ్మిదేళ్ల బి.ఆర్.యస్ ప్రభుత్వంలో యూనివర్సిటీలో శుభం గార్డెన్ నిర్మిస్తే దానిని బి.ఆర్.యస్ పార్టీ మరియు వారి అనుబంధ విద్యార్థి సంఘం ఎందుకు అడ్డుకోలేదని ఇప్పుడు పాఠశాల నిర్మిస్తాము అంటే ఎందుకు అడ్డుకుంటున్నారని ఒకసారి వారు ఆత్మ విమర్శ చేసుకోవాలని కోరారు. ప్రైవేటు యూనివర్సిటీలను తీసుకోవచ్చి ప్రభుత్వ యూనివర్సిటీ నాశనం చేసిందే బి.ఆర్.యస్ ప్రభుత్వమని దాని అనుబంధ విద్యార్థి సంఘం మరియు మరి కొన్ని విద్యార్థి సంఘాలను రెచ్చగొట్టి దీనిని అడ్డుకొవాలని చూస్తున్నారని వారి ఆటలు సాగవని ఇది యూనివర్సిటీకి ఆనుకొని ఉన్న ప్రస్తుతం ఖాళీ చేసిన సి.ఆర్.పి.ఫ్ క్యాంపు ఆవరణలో నిర్మించి తీరుతామని దీనికి సబ్బండ వర్గాల ప్రజల విద్యార్థి సంఘాల మద్దతు ఉన్నదని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు అందరు సహకరించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు ఓర్సు రాజేందర్ (కూడా) డా.రాజు నాయక్,వినోద్ లోక్ నాయక్(గిరిజన శక్తి) మట్టెడ కుమార్ (కుర్స) దోగ్గేలా తిరుపతి (డి.వై.ఫ్.ఐ) బొట్ల మనోహర్ (బి.యస్.ఫ్) మాలోతు వెంకట్ నాయక్,రమేష్ నాయక్ (టి.టి.ఎస్.ఎఫ్) కేతపాక ప్రసాద్(ఎమ్.వి.వి) కన్నం సునీల్ (టి.యస్.ఫ్) బోస్క నాగరాజు (పి.సి.యస్.ఫ్) మాసాని ప్రదీల్ (ఎస్.ఎస్.బి.ఎమ్) కర్నే గణేష్ (బి.సి విద్యార్థి సంఘం) వంశీ కృష్ణ (పి.డి.యస్.యూ) అలువాల కార్తిక్,బందీగా రాకేశ్ (యూత్ కాంగ్రెస్) సౌరం రాహుల్ (ఎన్.ఎస్.యూ.ఐ) విద్యార్థులు బాషిపాక తరుణ్, కడదారపు నవీన్, రవితేజ, సందీప్, సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# జూలై 23న విద్యాసంస్థల బంద్ జయప్రదం చేయండి

**వామపక్ష విద్యార్థి సంఘాలు**

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ, పిడిఎస్యు, ఏఐఎఫ్డిఎస్, ఏఐఎస్బి, ఏఐడీఎస్ఓ, ఏ.ఐ.పి.ఎస్.యు బాలసముద్రం ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘం నాయకులు ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాష బోయిన సంతోష్, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రంజిత్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కన్వీనర్ మా సావిత్రి, (పి.డి.ఎస్.యు) జిల్లా ఉపాధ్యక్షురాలు అనూష (ఏఐఎస్బి) హనుమకొండ జిల్లా కన్వీనర్ రోహిత్ లు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలని,రాష్ట్రంలో విద్యాశాఖకు ప్రత్యేక మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న తేదీన వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాలు,జూనియర్ కళాశాలల బంద్ నిర్వహిస్తున్నట్లు వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు ప్రకటించారు. ప్రయివేటు,కార్పొరేటు విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి. విద్యాశాఖ మంత్రిని తక్షణమే నియమించాలి. ఖాళీగా ఉన్న టీచర్, ఎంఈఓ, డిఈఓ పోస్టులను భర్తీ చెయ్యాలి. ఇంటర్ కళాశాలలో మధ్యాహ్న బోజన పథకాన్ని అమలు చేయాలి. పెండింగ్ స్కాలర్ షిప్ లను విడుదల చేయాలి. అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించి,నిధులు కేటాయించాలి. బెస్ట్ అవైలబుల్ స్కీమ్ బకాయిలు విడుదల చెయ్యాలి. విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాస్ లు ఇవ్వాలి. ఎన్ఈపి 2020 తెలంగాణలో అమలు చెయ్యకుండా అసెంబ్లీలో తీర్మానం చెయ్యాలి. ఈ డిమాండ్స్ పై ప్రభుత్వం వెంటనే దృష్టి సారించి విద్యారంగ సమస్యను పరిష్కరించాలని 23న తలపెట్టిన విద్యాసంస్థల బంద్ ను విద్యార్థులు, మేధావులు, కవులు, కళాకారులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు. బంధు జయప్రదం చేయాలని కోరుతూ భవిష్యత్ కార్యాచరణ ప్రకటించారు. 18/07/25 రోజున అంబేద్కర్ జంక్షన్ లో ఉదయం 11 గంటలకి పోస్టర్ ఆవిష్కరణ. 19/07/25. రోజున కాళోజీ జంక్షన్ లో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం. 21/07/25. బందు జయప్రదం కోరుతూ జిల్లా వ్యాప్త, విద్య సంస్థలకు విద్యార్థి సంఘాల రిప్రెంటేషన్ అందజేత. 23/07/25 విద్యాసంస్థల బంధు నిర్వహిస్తూ భారీ, బైక్ ర్యాలీ. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు జక్కుల భానుప్రసాద్, వేల్పుల చరణ్, బొజ్జ జ్యోతి, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్ చెన్నూరి సాయి కుమార్ మల్లేష్ బిరెడ్డి జశ్వంత్ రాహుల్ గణేష్. (ఏఐఎఫ్డిఎస్) జిల్లా నాయకులు పూల బోయిన రాజు, (పి.డి.ఎస్.యు) నాయకులు బాలకృష్ణ, వంశీ లతోపాటు తదితరులు పాల్గొన్నారు.




# మార్త భాస్కర్ రావుకు బెస్ట్ టీచర్ -2024 అవార్డు అందజేసిన కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ రావు జాదవ్



**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

శల్య తంత్రం, పరిశోధన, ఆరోగ్య సంరక్షణ, ప్రజాసేవ రంగాల్లో డాక్టర్ ప్రొఫెసర్ మార్త భాస్కర్ రావు చేసిన అద్భుతమైన కృషిని గుర్తించిన నేషనల్ సుశ్రుత అసోసియేషన్ ఇండియా బెస్ట్ టీచర్ (సీనియర్ గ్రూప్)–2024తో అవార్డుతో సత్కరించింది. నేషనల్ సుశృత అసోసియేషన్ ఆధ్వర్యంలో శల్యకాన్ –2025 జాతీయ సమావేశాలు ఇటీవల ఢిల్లీలో జరిగాయి. ఈ సందర్భంగా భాస్కర్ రావు ఈనెల 14న కేంద్ర ఆయుష్ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ చేతుల మీదుగా అవార్డు అందుకున్నాడు. వరంగల్ కు చెందిన డాక్టర్ ప్రొఫెసర్ మార్త భాస్కర్ రావు 35 సంవత్సరాలకు వైద్య సేవలందించడంతోపాటు బోధన, పరిశోధనలో అనుభవం ఉంది. 12 మంది పోస్ట్ గ్రాడ్యుయేట్‌లను పర్యవేక్షించారు. జాతీయ, అంతర్జాతీయ జర్నల్స్‌లో 8 పుస్తకాలు, 40 కి పైగా పరిశోధనా పత్రాలను ప్రచురించారు. ఆయన నేషనల్ సుశ్రుత అసోసియేషన్, భారతదేశంలో జీవితకాల సభ్యుడు. ఆయన ఆంగ్లంలో రాసిన 5 ఆయుర్ వేద పుస్తకాలు ప్రచురితం అవ్వడమేకాకుండా వేయికిపైగా జాతీయ, అంతర్ జాతీయ సమావేశాల్లో పాల్గొన్నారు. 30కి పైగా అంతర్జాతీయ పరిశోధన పత్రాలు సమర్పించారు. జపాన్, ఆస్ట్రేలియా, లండన్, అమెరికా లాంటి దేశాల్లో వివిధ పరిశోధనా పత్రాలను సమర్పించారు. ఇందుకు గాను జపాన్ లో యంగ్ సైంటిస్ట్ అవార్డు, లండన్ లో శుశ్రుత అవార్డు లభించింది. ప్రస్తుతం వరంగల్ లో పనిచేస్తూనే, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఆయుష్ మినిస్ట్రీ న్యూ ఢిల్లీ ఆధ్వర్యంలో రాష్ట్రీయ ఆయుర్ వేద విద్యాపీఠం న్యూ ఢిల్లీ గురుగాం కేంద్రంగా పనిచేస్తున్నారు. సర్జన్‌గా, ఆయన వివిధ సంక్లిష్టమైన, ఇతర పునరావృత అనోరెక్టల్ రుగ్మతల యొక్క 15,000 కి పైగా కేసులను నిర్వహించారు. ఇటీవల లేజర్ పైల్స్ పద్ధతిలో శిక్షణ పొందిన డాక్టర్ భాస్కర్ రావు 2020 నుండి 300కి పైగా కేసులను నిర్వహించారు. భాస్కర్ రావు అద్భుతమైన కృషిని గుర్తించిన నేషనల్ సుశ్రుత అసోసియేషన్ ఇండియా ఆయనను బెస్ట్ టీచర్ అవార్డు (సీనియర్ గ్రూప్)–2024తో సత్కరించింది. ఈ సందర్భంగా భాస్కర్ రావును పలువురు అభినందించారు.



# స్వచ్ఛ సర్వేక్షణ్‌లో ఇండోర్ ముందంజ

**ఐదు అవార్డులు గెల్చుకున్న ఆంధ్రప్రదేశ్**

**రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్న నారాయణ**

**న్యూఢిల్లీ,జూలై17(జై భీమ్ న్యూస్):**

కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ సర్వేక్షణ్ సర్వే 2024-25లో ఇండోర్ వరుసగా 8వ సారి అత్యంత పరిశుభ్రమైన నగరంగా నిలిచింది. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కూడా ఐదు అవార్డులు గెల్చుకుంది. స్వచ్ఛ సర్వేక్షన్–2025 అవార్డుల కార్యక్రమంలో ఏపీ నుంచి విజయవాడ, తిరుపతి, గుంటూరు, గ్రేటర్ విశాఖపట్నం (జీవీఎంసీ), రాజమండ్రి మున్సిపల్ కార్పొరేషన్లు అవార్డులు దక్కించుకున్నాయి. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఏపీ పురపాలక శాఖ మంత్రి నారాయణ అవార్డులు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కేంద్రమంత్రి మనోహర్ లాల్‌తోపాటు రాష్ట్ర పురపాలక శాఖ అధికారులు, ఆయా కార్పొరేషన్ల అధికారులు పాల్గొన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డులు అందుకోవడం గర్వకారణమని, ఈ విజయానికి కృషి చేసిన అధికారులు, సిబ్బందిని మంత్రి నారాయణ హృదయ పూర్వకంగా అభినందించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వచ్ఛ భారత్ మిషన్‌పై ప్రత్యేక దృష్టి సారించారని మంత్రి తెలిపారు. ఈ క్రమంలో ప్రతి నెలా మూడో శనివారం స్వచ్ఛతా కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు– చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని అవార్డులు సాధించేందుకు ఏపీ సన్నద్ధమవుతోందని, స్వచ్ఛతా కార్యక్రమాలకు ప్రజల సహకారం, అధికారుల అంకితభావం కూడా కీలకమని మంత్రి నారాయణ వెల్లడించారు.

# రైల్వే జీఎంని కలిసిన ఎమ్మెల్యే నాయిని

**కాజీపేట బస్ స్టాండ్ ఏర్పాటు స్థల ప్రక్రియ వేగవంతం చేయాలని వినతి**

**కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరిన ఎమ్మెల్యే నాయిని**



**హన్మకొండ జిల్లా (కాజీపేట) జై భీమ్ న్యూస్**

సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ గా నూతనంగా నియమితులై నేడు కాజీపేటకు విచ్చేసిన సంజయ్ కుమార్ శ్రీవాస్తవ్ ని కాజీపేట రైల్వే స్టేషన్ లో మర్యాదపూర్వకంగా కలిసిన వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అల్లుడు విష్ణు వర్ధన్. శాలువాతో సత్కరించి నూతన జీఎంకి ఎమ్మెల్యే నాయిని స్వాగతం తెలిపారు. హనుమకొండ నుంచి రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కి రోడ్డు మార్గం కాజీపేట మీదుగా ఉన్నదని కాజీపేట లో బస్ స్టాండ్ లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గతంలోనె రైల్వే శాఖకు కాజీపేట రైల్వే స్టేడియం లో ఉన్న స్థలాన్ని మంజూరు చేయాలని కోరడం జరిగిందని బస్ స్టాండ్ నిర్మాణం కోసం స్థల కేటాయింపు ప్రక్రియ సానుకూల దృక్పథంలో వేగవంతం చేయాలని లేక ద్వార పేర్కొన్నారు. కోచ్ ఫ్యాక్టరీలో స్థానికులకు ఉద్యోగ,ఉపాధి రంగాల్లో 50% ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. గతంలో ఆగిపోయిన రైళ్లను పునః ప్రారంభించి కాజీపేటలో హాల్టింగ్ కల్పించాలని కోరారు. రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. జంట నగరాలుగా ఉన్న ఈ ప్రాంతంలో రైల్వే డివిజన్ ఏర్పాటు ఆవశ్యకత ఉందని తెలిపారు. ఎమ్మెల్యే నాయిని కోరిన అంశాలపై సానుకూలంగా స్పందించిన జీఎం. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రజాలి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అంకుస్, నాయకులు మనోహర్,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# కాలం చెల్లిన పాలు, పెరుగు బట్టర్ మిల్క్ లు అమ్ముతున్న ప్రియా డైరీ

**ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రియా మిల్క్ డైరీ యజమాన్యం**




**కరీంనగర్ జిల్లా జై భీమ్ న్యూస్**

కరీంనగర్ పట్టణంలో కిషన్ నగర్ లో ప్రియా డైరీ పార్లర్ లో డేట్ అయిపోయిన(కాలం చెల్లిన) పాలు అమ్ముతూ పాలు పెరుగు మజ్జిగ అమ్ముతున్నారు. డేటు అయిపోయిన పాలు, పెరుగు, బటర్ మిల్క్ ఎందుకు అమ్ముతున్నారని ప్రశ్నిస్తే మేము ఇలాగే అమ్ముతామంటున్నా డైరీ యజమాన్యం ఎవరికి చెప్పుకుంటారో చెప్పుకో అంటూ బెదిరింపులకు గురి చేస్తున్న డైరీ యజమాన్యం.. స్టోరేజ్ పెట్టి పాలు, పెరుగు, బట్టర్ మిల్క్, డేట్ అయిపోయిన(కాలం చెల్లిన) పాలు, పెరుగు, బట్టర్, మిల్క్ అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న డైరీ యజమాన్యంని ప్రజలు ప్రశ్నిస్తే నీ ఇష్టం ఏమైనా చేసుకోండి అంటున్న డైరీ యజమాన్యం ఏ అధికారి ఏం చేయలేడు అంటూ నీ ఇష్టం ఉంటే కొనుక్కో లేకపోతే వెళ్ళిపో అంటున్న డైరీ యజమాన్యం సామాన్యప్రజలకు ఒక న్యాయం లీడర్లకు ఒక న్యాయమా అంటున్న ప్రజలు సామాన్య ప్రజలు పాల డైరీలు పెట్టుకుంటే ఇలాంటి ఏమన్నా జరుగుతే తక్షణమే వారిపై చర్యలు తీసుకుంటారు. అంటే నాయకులకు చట్టం ప్రజలకు చట్టమా అనుకుంటున్నారు. నాయకులు అండదండలు ఉండేప్పటికేనా ఇంత దౌర్జన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ప్రియా డైరీ యజమానిపై తక్షణమే చట్టరిత చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కోరుతున్న ప్రజలు...

# ఫోన్ ట్యాపింగ్‌పై వివరాలు ఇస్తా: బండి

**హైదరాబాద్,జూలై17(జై భీమ్ న్యూస్):**

మాజీ సీఎం కేసీఆర్ చేసిన పాపాల వల్లే పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్రమంత్రి బండి సంజయ్ అన్నారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు రావాలని జూబ్లీహిల్స్ ఏసీపీ లేఖ రాసిన నేపథ్యంలో ఆయన స్పందించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి నోటీ–సులు వచ్చాయి. నాతో పాటు– నా కుటుంబం, సిబ్బంది ఫోన్లు కూడా ట్యాప్ చేశారు. పడకగదిలో దంపతుల మాటలూ ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారు. నాకు తెలిసిన, నా వద్ద ఉన్న సమాచారం పోలీసులకు తెలియజేస్తానని బండి సంజయ్ అన్నారు.

# మహిళల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట






**పలు వ్యాపారుల్లో మహిళలు ఆర్థికంగా ఎదుగాలి**
**మహిళల పేరు మీదే ఇందిరమ్మ ఇండ్ల మంజూరు**
**మహిళా సంఘాలలో నూతన సభ్యులను చేర్పించాలి**
**మంత్రి సీతక్క**

**ములుగు జిల్లా జై భీమ్ న్యూస్**

రాష్ట్రంలోని మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రజా ప్రభుత్వం ప్రత్యేక కార్యచరణ రూపొందించి ఆర్థికంగా ఎదగడానికి కృషి చేస్తున్నదని, మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందడానికి ప్రతి మహిళను సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని గిరిజన భవన్ లో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, అదనపు సి ఈ ఓ సేర్ప్ పి. కట్యాయని దేవి, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవి చందర్ లతో కలిసి ఇందిరా మహిళా శక్తి సంబరాలలో పాల్గొని వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం ఇందిరమ్మ కళలను నెరవేర్చడానికి పలు పథకాలను అమలు చేయడం జరుగుతుందని, మహిళా జీవితాల్లో వచ్చిన మార్పును గుర్తు చేసుకుంటూ సంబరాలు చేసుకునేందుకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళా సంఘాలకు దాదాపు 26 వేల కోట్ల రూపాయలు బ్యాంక్ లింకేజ్ రుణాలు పంపిణీ చేశామని అన్నారు. రాష్ట్రంలోని మహిళా సంఘాలకు లక్షల కోట్లు కేటాయించడంతో పాటు వడ్డీ రుణమాఫీ చేసిన ఘనత తమ దేనని, మహిళలు అన్ని రంగాలలో రాణించడానికి పలు సంక్షేమ ఫలాలను అమలు చేయడంతో పాటు పలు రంగాలలో రాణించడానికి ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాల కన్నా ప్రైవేట్ రంగంలో పలు వ్యాపారంలో మహిళలు రాణించడానికి అవకాశం ఉందని, ప్రభుత్వం కల్పిస్తున్న సంక్షేమ ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ములుగు జియోజకవర్గం లో 9 మండల సమాఖ్యలు, 330 గ్రామ సమాఖ్యలు, 6 వేల 904 స్వయం సహాయక సంఘాలు, 69,736 స్వయం సహాయక సంఘాల సభ్యులు పాల్గొంటున్న ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా కృషి చేయడానికి బ్యాంకు లింకేజీల ద్వారా 2024- 25 ఆర్థిక సంవత్సరంలో 249.07 కోట్ల రూపాయల రుణాలను అందించడం జరిగిందని, 2025- 26 ఆర్థిక సంవత్సరానికి గాను 618 స్వయం సహాయక సంఘాలకు 54.79 కోట్ల రుణాలను అందించడం జరిగిందని వివరించారు. బ్యాంకుల ద్వారా రుణాలు పొందిన 5109 స్వయం సహాయక సంఘాల లోని సభ్యులకు మహిళా 884.53 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను అందించడం జరిగిందని, 5212స్వయం సహాయక సంఘాల లోని 52615 మంది సభ్యులకు 10 కోట్ల 74 లక్షల వడ్డీ లేని రుణాలను మహిళా శక్తి సంబరంలో అందించడం జరిగిందని తెలిపారు. మహిళల ఆర్థిక స్వలంబం కోసం ఇప్పటికే ఆర్టీసీ బస్సులను అందజేయడంతో పాటు లోన్ బీమా పథకం, ప్రమాద బీమా పథకం ఏర్పాట్లు, కొత్త సంఘాల ప్రారంభం, స్త్రీ నిధి రుణాలు అందజేయడం, మైక్రో ఎంటర్ప్రైజెస్, పాడి గేదెల పెంపకం, పెరటి కోళ్ల పెంపకం, పౌల్ట్రీ మదర్ యూనిట్, సంచార చేపల విక్రయ కేంద్రం, వ్యవసాయ అనుబంధ జీవనోపాధి కల్పన కోసం, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ లో ఏర్పాటు, వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాట్లు తదితర కార్యక్రమాలను మహిళా సంఘాల చే నిర్వహించడం జరుగుతుందని వివరించారు. గతంలో ఎన్నడు లేని విధంగా మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక అభివృద్ధి చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కృతనిక్షత తో ఉందని మంత్రి తెలిపారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్ వంటి వివిధ వ్యాపారాలు చేయడం వల్ల నెలకు మహిళలకు అదనపు ఆదాయం లభిస్తుందని అన్నారు. ఆర్టిసి కు పెట్టిన అద్దె బస్సు ద్వారా నెలకు 75 వేల రూపాయల ఇస్తున్నామని అన్నారు. మహిళా సంఘాలకు అందించిన రుణాలు 99 శాతం తిరిగి చెల్లిస్తున్నామని అన్నారు. బ్యాంకులు నేడు మహిళా సంఘాలకు క్యూ కట్టి రుణాలు అందిస్తున్నారని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల్లో ఉన్న సభ్యులు ప్రమాదవశాత్తు మరణిస్తే 10 లక్షల రూపాయల అందిస్తున్నామని అన్నారు. మహిళ సభ్యులు సాధారణంగా మరణిస్తే 2 లక్షల రూపాయల వరకు లోన్ బీమా అమలు అవుతుందని అన్నారు. 60 సంవత్సరాల నిండిన వారిని కూడా మహిళా సంఘాలలో చేర్చాలని, 15 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళ సంఘంలో ఉండేలా చూడాలని అన్నారు. మహిళా సంఘం సామాజిక భరోసాగా పని చేయాలని అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే ఆ కుటుంబం ఎదగడానికి దోరపడుతుందని ప్రతి మహిళ ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. మహిళలను కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యం. భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. ఈ సందర్భంగా భద్రాచలం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ గత పాలకుల హయాంలో నిర్లక్ష్యం చేసిన వడ్డి లేని రుణాలను ప్రజా ప్రభుత్వంలో పునరుద్దరించామని అన్నారు. మహిళలను కోటీశ్వరులు చేయాలనే లక్ష్యంతో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం కింద ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు. మహిళల చేతిలో డబ్బులు ఉండాలని లక్ష్యంతో ఇందిరమ్మ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తుందని తెలిపారు. పేద కుటుంబాలకు రాష్ట్రంలో సన్న బియ్యం రేషన్ కార్డు ద్వారా సరఫరా చేస్తున్నామని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నామని అన్నారు. ఆర్థికంగా అనేక కష్టాలు ఉన్నప్పటికీ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని అన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా ప్రభుత్వం అమలు చేస్తుందని అన్నారు. మహిళల ఆశీర్వాదం ఉంటే ప్రభుత్వం చల్లగా ఉంటుందని అన్నారు. ప్రభుత్వ పథకాలతో జిల్లాలో మహిళలు అభివృద్ధి. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సాయం. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను జిల్లాలో విజయవంతంగా అమలు చేస్తున్నామని, మహిళా సంఘాల్లో ఉన్న మహిళలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన మహిళలు ఆర్థికంగా పెట్టుబడి పెట్టని పరిస్థితిలో ఉన్న మహిళలకు లక్ష రూపాయల ముందస్తు రుణాలను ముందస్తు అందజేస్తున్నామని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి కలెక్టరేట్, రామప్ప, ఐటీడీఏ, బోగత జలపాతం, జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి ముందు మహిళా శక్తి క్యాంటీన్లను ఏర్పాటు చేశామని, రానున్న రోజులలో లక్నవరం, బ్లాక్ బెర్రీ పర్యటక ప్రాంతంలో ఏర్పాటు చేస్తామని అన్నారు. జిల్లాలోని మహిళా సంఘాల మహిళలకు ఇప్పటివరకు 300 కోట్ల రూపాయల రుణాలను మంజూరు చేయగా, 10 కోట్ల రూపాయల వడ్డీ రుణాలను వారి ఖాతాలోని జమ చేయడం జరిగిందని వివరించారు. రానున్న రోజులలో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందుతున్న ములుగు జిల్లాలో మహిళలు అన్ని రంగాలలో ఆర్థికంగా ఎదగడానికి వినూత్న కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఇంద్ర మహిళా శక్తి సంఘ సభ్యులకు వడ్డీ లేని రుణాల చెక్కులు, లోన్ భీమా, ప్రమాద చెక్కులను పంపిణీ చేసారు. మైనార్టీ శాఖ ఆధ్వర్యంలో 4 గురికి కుట్టు మిషన్లను మంత్రి సీతక్క అందచేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, సంబంధిత అధికారులు, మండల సమాఖ్య సభ్యులు, ఏ.పి.ఎం.లు, మహిళలు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కో లివింగ్ హాస్టల్స్ విష సంస్కృతిని వెంటనే రద్దు చేయాలి

**ఓయూ జేఏసీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత**



**హైద్రాబాద్ జై భీమ్ న్యూస్**

మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఓయూ జేఏసీ నాయకుల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర డిజిపి (డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్) జితేందర్ ని కలిసి తెలంగాణ రాష్ట్రంలో, ముఖ్యంగా హైదరాబాద్ మహానగరంలో కొ లివింగ్ హాస్టల్స్ (యువతి యువకులు కలిసి ఉండే హాస్టల్స్), తెలంగాణ రాష్ట్రంలో పెరిగిపోతున్న గన్ కల్చర్ గురించి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఓయూ జేఏసీ చైర్మన్, బిజెపి రాష్ట్ర నాయకులు రాజు నేత మాట్లాడుతూ హైదరాబాదు నగర నడిబొడ్డున మరియు నగర శివారులలో ఇటీవల కాలంలో పాశ్చాత్య విష సంస్కృతి పెరిగిపోతున్న సందర్భంగా ఇంజనీరింగ్ కళాశాలల విద్యార్థులు, ఐటి ఉద్యోగులను లక్ష్యంగా చేసుకొని కో - లివింగ్ హాస్టల్స్ పేరిట విద్యార్థి, యువత జీవితాలు నాశనం చేస్తున్నారని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుంచి నిరుపేద మధ్యతరగతి కుటుంబాల పిల్లలను లక్ష్యంగా చేసుకొని హైదరాబాదు మహా నగరానికి ఉన్నత విద్య మరియు ఉపాధి కోసం వస్తున్న వారే లక్ష్యంగా కో లివింగ్ హాస్టల్స్ సంస్కృతి ద్వారా యువతి యువతను ఆఫర్ల పేరిట ఆకర్షించి అనేక రకాలైన మోసాలు చేస్తున్నారని అన్నారు. ఇవే కాకుండా కో- లివింగ్ హాస్టల్స్ లో మాదకద్రవ్యాలు (గంజాయి, డ్రగ్స్) వాడకం పెరిగిపోతుంది, తద్వారా యువతీ యువకుల జీవితాలు నాశనం అవుతున్నాయి. నగర శివారులో ఎటువంటి పరిమిషన్స్ లేకుండా కో లివింగ్ హాస్టల్స్ నడుపుతున్నారు, పుట్టగొడుగుల్లా గల్లీకో హాస్టల్ పేరిట పర్మిషన్ లేకుండా లాభాలే ధ్యేయంగా యదేచ్ఛగా నడిపిస్తున్నారు. కావున పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న అక్రమ హాస్టల్స్ మీద తక్షణమే మీరు ప్రత్యేక శ్రద్ధ వహించి వాటి మీద ప్రత్యేక బృందాల చేత తనిఖీలు నిర్వహించి చర్యలు తీసుకోవాలి. చట్ట వ్యతిరేక కార్యక్రమాలు నిర్వహిస్తున్న యాజమాన్యాల మీద తగు చర్యలతో పాటు కేసులు నమోదు చేయాలి. మరియు ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా లైసెన్స్ లేని, ఉన్నటువంటి కొంతమంది వ్యాపారస్తులు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులతో కుమ్మక్కై, అక్రమ గన్ కల్చర్ వాడకం ద్వారా రాష్ట్రంలో ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు. విపరీతంగా నేరాలు పెరిగిపోతున్న సందర్భంగా అక్రమ మారణాయుధాల రవాణా మీద దృష్టి పెట్టి చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఉస్మానియా యూనివర్సిటీ మలిదశ తెలంగాణ ఉద్యమకారులు ఎనుగంటి రాజు నేత, చెరుకు మణికంఠ, ఏకుల జగన్, ఇమ్మడి మహేష్, గద్దె మహేష్, సత్తూరి శ్రీశైలం, గోవింద్ సురేష్ తదితరులు హాజరయ్యారు.

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత



**జనగాం జిల్లా జై భీమ్ న్యూస్**

పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్య క్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను పాలకుర్తి క్యాంప్ ఆఫీస్ లో వశపాక రాధ - 71500 నందనబోయిన బిక్షపతి - 31000, వల్లెపు లక్ష్మయ్య - 11500, ఇస్లావత్ నరసింహ - 15000 ల రూపాయలను లబ్ధిదారులకు అందజేసిన ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు, మచ్చ కుమారస్వామిలు అందజేశారు. వీరందరూ రాయపర్తి మండలం తిరుమలాయపల్లి, తేట్టకుంటతండా గ్రామానికి చెందిన లబ్ధిదారులు వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొందగా, వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేట్టకుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు నవీన్, లబ్ధిదారులు పాల్గొన్నారు

## భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బోగారపు దయానంద్

**వరంగల్ జై భీమ్ న్యూస్**

గురువారం రోజున వరంగల్ శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్సీ బోగారపు దయానంద్. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్సీకి ఆలయ ధర్మకర్త శ్రీ తొనుపునూరి వీరన్న ఘన స్వాగతం పలికారు. పూజానంతరం అర్చకులు మహాదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందచేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గుండా రవీందర్, పాల సత్యనారాయణ తదిరలులు పాల్గొన్నారు.



## కాకతీయుల భక్తి ప్రాసిస్తానికి ప్రతీకగా శ్రీ వైద్యనాథ దేవాలయం నిర్మించాలని పిలుపునిచ్చిన దేవాలయ కమిటీ




**జనగాం జిల్లా (స్టేషన్ ఘన్పూర్) జై భీమ్ న్యూస్**

గురువారం రోజున ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో స్టేషన్ ఘనపూర్ లోని తల కాయలగుట్ట, భైరవ గుట్ట, పల్లగుట్ట రోడ్ లోని మహిమాన్వితుడైనా శ్రీ వైద్యనాథ్ దేవాలయం. నిర్మాణానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్థానిక శాసనసభ్యులు కడియం శ్రీహరి, కడియం కావ్య సహకరించాలని బూనేటి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం

**హైదరాబాద్,జూలై17(జై భీమ్ న్యూస్):**

నగరంలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసింది. దీంతో రోడ్లన్నీ జలమయమయ్యాయి. సాయంత్రం ప్రాంతంలో పలుచోట్ల వర్షం పడడంతో నగర ప్రజలు ఊరట చెందారు. కూకట్పల్లి, హైదర్నగర్, ఆల్విన్ కాలనీ, ప్రగతి నగర్, కాప్రా, ఈసీఐఎల్, సైనిక్పురి, మల్కాజ్గిరి, సికింద్రాబాద్, తిరుమలగిరి, బొల్లారం, బోయిన్పల్లి, మారేడ్పల్లి, చిలకలగూడ, బేగంపేట, అల్వాల్ ప్రాంతాల్లో వర్షం పడింది. పలుచోట్ల రోడ్లపై నీరు నిలిచిపోవడంతో వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. ప్రభుత్వ, ప్రైవేటు- కార్యాలయాల నుంచి వచ్చే ఉద్యోగులు అసౌకర్యానికి గురయ్యారు.

## మేయర్కు'ఓబీసీల పోరుబాట'ఆహ్వానం!

**హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్**

మధ్యప్రదేశ్ ప్రజా ఆరోగ్య, సాంకేతిక శాఖల ప్రిన్సిపల్ సెక్రటరీ,సీనియర్ ఐఏఎస్ అధికారి పరికిపండ్ల నరహరి రచించిన ఓబీసీల పోరుబాట పుస్తక సమీక్ష కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరు కావాలని,గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ గుండు సుధారాణికి ఆహ్వానాన్ని వాక్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వన్నాల వెంకట రమణ, ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ గౌరవ సలహాదారులు వేముల సదానందం నేతలు గురువారం అందజేశారు. స్వాతంత్ర్యం సిద్ధించినప్పటి నుండి ఓబీసీల హక్కుల ఎలా హరించబడ్డాయి. రాజకీయంగా, సామాజికంగా జరిగిన అన్యాయం గురించి ఓబీసీల పోరుబాట పుస్తకంలో పొందుపరిచారు.ఓబీసీల హక్కుల సాధన పోరుకు దిక్సూచిగా ఉన్న ఓబీసీల పోరుబాట పుస్తకంపై సమీక్ష నిర్వహించాలని ది వీవర్స్ వెల్ఫేర్ ట్రస్ట్ బోర్డ్ నిర్ణయించన విషయం తెలిసిందే! ఈ మేరకు ఈ నెల 20న హరిత కాకతీయ కాన్ఫరెన్స్ హాల్లో ఉదయం 10-00 గం.లకు బీసీ మేధావుల సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి పుస్తక రచయిత పరికిపండ్ల నరహరి హాజరవుతారు. కాగా ముఖ్య అతిథిగా జిడబ్ల్యూఎంసి మేయర్ గుండు సుధారాణి ఆహ్వానం అందజేసి హాజరు కావాల్సిందిగా వన్నాల వేముల కోరారు.



# తెలంగాణలో సెమీకండక్టర్ ప్రాజెక్టులకు త్వరగా ఆమోదం తెలపండి

మొదటి పేజీ తరువాయి



శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి రైల్ భవన్‌లో అశ్విని వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా రంగారెడ్డి జిల్లా ముచ్చెర్లలో హైటెక్ ఎలక్ట్రానిక్ పార్క్ (హైటెక్ ఎలక్ట్రానిక్ పార్క్) ఏర్పాటుకు ఈఎంసి 2.0 పథకం కింద తెలంగాణ అభ్యర్థనను కేంద్ర మంత్రి దృష్టికి తెచ్చారు. రీజినల్ రింగు రోడ్డు సమీపంలో నూతన ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ పార్క్‌ను ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి విజ్ఞప్తులకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు. తెలంగాణలో రైల్వే అనుసంధానత పెంపు కోసం నూతన ప్రాజెక్టులకు అనుమతులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ రీజినల్ రింగు రోడ్డుకు సమాంతరంగా రీజినల్ రింగ్ రైలు (రీజినల్ రింగ్ రైల్వే) ప్రాజెక్టును ప్రతిపాదించామని, ఇందుకు రైల్వే బోర్డు ఇప్పటికే ఫైనల్ లొకేషన్ సర్వేకు అనుమతి ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. రూ.8 వేల కోట్ల విలువైన ఈ రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్ట్‌కు త్వరగా అనుమతులు ఇవ్వాలని కోరారు. రీజినల్ రింగ్ రైలుతో గ్రామీణ, పట్టణ ప్రాంతాల మధ్య అనుసంధానత పెరగడంతో పాటు హైదరాబాద్ నగరంలోని ప్రధాన స్టేషన్లలో ట్రాఫిక్ రద్దీ తగ్గుతుందని కేంద్ర మంత్రికి వివరించారు. రీజినల్ రింగ్ రైలు ప్రాజెక్టుతో గ్రామీణ పేదరికం తగ్గడంతో పాటు పట్టణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని చెప్పారు. హైదరాబాద్ డ్రైపోర్ట్ నుంచి బందరు ఓడ రేవుకు అనుసంధానంగా రైలుమార్గం మంజూరు చేయాలని ముఖ్యమంత్రి కోరారు. ఔషధాలు, ఎలక్ట్రానిక్ పరికరాలు, ఫుడ్ ప్రాసెసింగ్ ఉత్పత్తుల ఎగుమతులు, పలు దిగుమతులకు ఈ మార్గం దోహదపడుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో రైల్వే ఆపరేషన్స్‌ను మరింత సమర్థంగా నిర్వహించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రయాణికులకు భద్రత, వేగవంతమైన సేవలు అందించేందుకు కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. తెలంగాణలో వివిధ ప్రాంతాల అనుసంధానత, పారిశ్రామిక, వ్యవసాయక ఎగుమతులు, దిగుమతుల కోసం వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి నూతన రైలు మార్గాలకు సంబంధించి పలు ప్రతిపాదనలను అందించారు. ఇందులో భాగంగా వికారాబాద్ - కృష్ణా (122 కిలోమీటర్ల అంచనా వ్యయం రూ.2,677 కోట్లు), కల్వకుర్తి - మాచర్ల (100 కిలోమీటర్ల అంచనా వ్యయం రూ.2 వేల కోట్లు), డోర్నకల్ - గద్వాల (296 కిలోమీటర్ల అంచనా వ్యయం రూ.6,512 కోట్లు), డోర్నకల్ - మిర్యాలగూడ (97 కిలోమీటర్ల అంచనా వ్యయం 2,184 కోట్లు) మార్గాలను వంద శాతం రైల్వే శాఖ వ్యయంతో మంజూరు చేయాలని కేంద్ర మంత్రిని కోరారు. కేంద్ర మంత్రితో జరిగిన సమావేశంలో ఎంపీలు పోరిక బలరాం నాయక్, సురేశ్ కుమార్ షెట్కార్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కుందూరు రఘువీర్ రెడ్డి, రామసహాయం రఘురాం రెడ్డి ఉన్నారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**మంచిర్యాల జిల్లా జై భీమ్ న్యూస్**




వర్షాకాలం నేపథ్యంలో విద్యార్థుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ సూచించారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీరు, విద్యుత్, మూత్రశాలలు, అదనపు గదులు, ఇతర సౌకర్యాలు కల్పించిందని తెలిపారు. విద్యలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని ఉపాధ్యాయులకు సూచించారు.

## ఆరోగ్య కేంద్రాలు కాయకల్ప అవార్డు 2024 - 2025 సంవత్సరానికి ఎంపిక

**అభినందించిన జిల్లా కలెక్టర్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావులు**





**వరంగల్ జిల్లా జై భీమ్ న్యూస్**

కలెక్టర్ జిల్లా మెజిస్ట్రేట్ వరంగల్ డాక్టర్ సత్య శారద దేవి సూచనలతో వరంగల్ జిల్లాలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు తీర్చిదిద్ది ఆరోగ్య సేవలు అందిస్తున్న క్రమంలో ఇంక్వాస్ పరిశీలించి కొన్ని ఇనిస్ట్యూట్స్ లను కాయకల్ప అవార్డుకు నమోదు చేసినందుకు జిల్లా కలెక్టర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు సంబంధిత మెడికల్ ఇన్స్టిట్యూట్ ల సిబ్బందికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో ప్రధానంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు గీసుకొండ, పర్వతగిరి, సంగెం, నెక్కొండ, నల్లబెల్లి ,మేడ పెల్లి, కేశవాపూర్, అలంకానిపేట, పైడిపల్లి, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు కీర్తి నగర్, దేశాయిపేట, చింతల్ ఆయుష్మాన్ ఆరోగ్య కేంద్రాలు నర్సంపేట 3, అశోక్ నగర్ 1, తిమ్మంపేట్, రెడ్లవాడ, ఇటికాల పెల్లి, ధర్మవరం అమీనా బాద్, కోనాపురం, తూర్పు తండా, గవిచర్ల కాయకల్ప అవార్డు 2024 - 2025 సంవత్సరానికి ఎంపిక కావడం గర్వించదగిన చేయమన్నారు. జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది నిరంతరం ప్రజలకు సేవలందిస్తూ , కలెక్టర్ ఆదేశాలను పాటించి వరంగల్ జిల్లాను ఆరోగ్య జిల్లాగా మార్చాలని తెలిపారు.

## కన్న కూతురుతో అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు



**జనగామ జిల్లా జై భీమ్ న్యూస్**

దేవరుప్పుల మండలంలోని ఓ గ్రామానికి చెందిన మైనర్ బాలికను ఆమె కన్న తండ్రి లైంగికంగా వేధించాడు. ఈ విషయం ఆ బాలిక తల్లికి చెప్పినప్పటికీ ఆమె స్పందించ లేదు. మరోసారి వేధించడంతో బాలిక తన పెద్దమ్మకు జరిగిన విషయం తెలిపింది. దీంతో ఆమె సహకారంతో బాలిక స్థానిక పోలీస్టేషన్ లో ఫిర్యాదు చేసింది. బాలిక తండ్రిపై పోక్సో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దేవరుప్పుల మండల ఎస్సై ఊర సృజన్ కుమార్ తెలిపారు. కాగా ఆ బాలికను బాలల సంరక్షణ అధికారులకు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం

**ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు**




**వరంగల్ జిల్లా (రాయపర్తి) జై భీమ్ న్యూస్**

తిరుమలాయపల్లి గ్రామానికి చెందిన మచ్చ మలికాంబ- రాములు మొదటి విడుత ఇందిరమ్మ ఇల్లు రాగా, వారి ఇంటి నిర్మాణాన్ని బేస్మెంట్ వరకు నిర్మించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం మొదటి విడత ఒక లక్ష రూపాయల చెక్కును లబ్ధిదారుల బ్యాంక్ అకౌంట్లో నేరుగా జమ చేసింది. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పాలకుర్తి శాసనసభ్యులు హనుమాండ్ల యశస్విని రెడ్డికి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డికి వారు ఎంతో సంతోషంతో ధన్యవాదాలు తెలుపుతూ, ఇందిరమ్మ ఇండ్లకు పేద ప్రజలను లబ్ధిదారులగా ఎంపిక చేసిన గ్రామ నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ మహాసభల మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు ,మండల బీసీ సెల్ అధ్యక్షుడు మచ్చ కుమారస్వామి, గ్రామ సీనియర్ నాయకులు జినుగు సోమిరెడ్డి, గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షుడు వశపాక ఎల్లయ్య, గ్రామ యూత్ అధ్యక్షుడు బండి రమేష్ ,యూత్ నాయకులు బండి రాజు, బండి రాములు ముద్రబోయిన ముత్తయ్య పాల్గొన్నారు.

## నర్సంపేట, ఖానాపూర్, దుగ్గొండి పోలీస్ స్టేషన్లను సందర్శించిన సిపి. సన్ ప్రీత్ సింగ్

**జై భీమ్ న్యూస్ వరంగల్ కమిషనరేట్**





వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ గురువారం నర్సంపేట డివిజన్ పరిధిలోని నర్సంపేట, దుగ్గొండి, ఖానాపూర్ పోలీస్ స్టేషన్లతో పాటు, నర్సంపేట ఏసిపి, దుగ్గొండి సర్కిల్ పోలీస్ కార్యాలయాలను సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ అధికారులు పోలీస్ కమిషనర్ మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలిమచడంతో పాటు, స్టేషన్ పనీతీరు, స్టేషన్ పరిధిలో అధికంగా నమోదయ్యే కేసుల వివరాలతో పాటు, గ్రామాల వివరాలను పోలీస్ కమిషనర్ సంబంధిత స్టేషన్ అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## అభివృద్ధి పనులను ప్రారంభించి, కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే





**జై భీమ్ న్యూస్ ఐనవోలు మండలం (వర్ధన్నపేట నియోజకవర్గం)**


ఐనవోలు మండలం కొండపర్తి గ్రామం నుండి ఒంటిమామిడిపల్లి వరకు 6 కోట్ల 71 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డు మరియు ఐనవోలు నుండి రాంనగర్ వరకు 5 కోట్ల 24 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డు పనులను మరియు ఐనవోలు నుండి రాంనగర్ వరకు 6కోట్ల రూపాయలతో నిర్మించిన 2 హై లెవెల్ బ్రిడ్జిలను వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు గారితో కలిసి ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు గారు మరియు ఐనవోలు మండల మాజీ ఎంపీపీ మధుమతి. అనంతరం స్తానిక మల్లికార్జున గార్డెన్స్ లో నిర్వహించిన కార్యక్రమంలో ఐనవోలు మండలంలోని పలు గ్రామాల అర్హులైన 36 మంది లబ్ధిదారులకు మంజూరైన 36 లక్షల 4వేల 176 రూపాయల కల్యాణలక్ష్మి - షాది ముభారక్ చెక్కులను ఎమ్మెల్యేతో కలిసి చైర్మన్ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్, రెవెన్యూ అధికారులు,స్తానిక మాజీ ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు అందజేత

**రాయపర్తి, (జై భీమ్ న్యూస్)**

పాలకుర్తి శాసనసభ్యురాలు హనుమాండ్ల యశస్విని రెడ్డి, టీపీసీసీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి ఆదేశాల మేరకు సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) చెక్కులను పాలకుర్తి క్యాంప్ ఆఫీస్ లో వశపాక రాధ 71500 నందనబోయిన బిక్షపతి 31000, వల్లెపు లక్ష్మయ్య 11500,ఇస్లావత్ నరసింహ 15000ల రూపాయలను లబ్ధిదారులకు అందజేసిన ముదిరాజ్ మహాసభ మండల అధ్యక్షుడు ముద్రబోయిన వెంకటేశ్వర్లు,మచ్చ కుమారస్వామిలు అందజేశారు. వీరందరూ రాయపర్తి మండలం తిరుమలాయపల్లి, తేట్టకుంటతండా గ్రామానికి చెందిన లబ్ధిదారులు వివిధ అనారోగ్య కారణాలతో ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్స పొందగా, వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి చెక్కులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో తేట్టకుంట తండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు నవీన్, లబ్ధిదారులు పాల్గొన్నారు.






# బాహుబలిని కట్టప్ప చంపకపోతే..

### సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ

బాహుబలి మూవీపై ఇప్పుడు సోషల్ మీడియా వేదికగా ఆసక్తికర చర్చ సాగుతోంది. బాహుబలిని కట్టప్ప ఎందుకు చంపాడు' పదేళ్ల కిందట యావత్ భారత్ దేశం ఈ ప్రశ్నకు సమాధానం కోసం ఎదురు చూసింది. ఒకవేళ 'బాహుబలిని కట్టప్ప చంపకపోతే' అంటూ 'బాహుబలి' టీ-మ్ అడిగిన ప్రశ్నకు రానా సమాధానం ఇచ్చారు. 'అదే జరిగితే, అతని బదులు నేనే చంపేసేవాడిని' అని అన్నారు. దీనిపై ప్రభాస్ స్పందించారు. 'రూ.1000 కోట్ల కలెక్షన్స్ సాధించిన పోస్టర్‌ను పంచుకుంటూ 'దీని కోసం నేను అదే చేయనిచ్చేవాడిని భళ్లా' అని రిప్లై ఇచ్చారు. ప్రస్తుతం ఇద్దరి మధ్య జరిగిన చర్చ సామాజిక మాధ్యమాల వేదికగా నవ్వులు పూయిస్తోంది. ప్రభాస్, రానా, అనుష్క, సత్యరాజ్, రమ్యకృష్ణ కీలక పాత్రల్లో ఎస్.ఎస్.రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన ఎపిక్ యాక్షన్ మూవీ 'బాహుబలి'. రెండు భాగాలుగా వచ్చిన ఈ మూవీ తెలుగు సినీ ఖ్యాతిని ప్రపంచ యవనికపై నిలబెట్టింది. ఇప్పుడు ఈ రెండింటినీ కలిపి 'బాహుబలి: ది ఎపిక్' పేరుతో ఒకే మూవీగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఇప్పటికే ఇందుకు సంబంధించిన పనులు మొదలయ్యాయి. ఈ క్రమంలో ప్రభాస్, రానాల మధ్య సామాజిక మాధ్యమాల వేదికగా ఆసక్తికర చర్చ నడిచింది. బాహుబలి: ది ఎపిక్' రన్-టైమ్‌పై ప్రస్తుతం చర్చ నడుస్తోంది. 'బాహుబలి: ది బిగినింగ్', 'బాహుబలి: ది కన్‌క్లూజన్' రెండు సినిమాల నిడివి కలిపితే ఐదున్నర గంటలకు పైనే ఉంది. ఈ మొత్తాన్ని మూడున్నర గంటలకు కాస్త అటూఇటూగా కట్ చేయాల్సి ఉంది. ప్రస్తుతం టీ-మ్ ఈ పనిలోనే ఉంది. కథాగమనంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా రెండు సినిమాలను కలపడం కత్తిమీద సామే. ఇదే విషయమై చిత్ర బృందం కూడా స్పందించింది. అక్టోబరు 31న 'బాహుబలి: ది ఎపిక్'ను విడుదల చేయనున్నారు.



# హరిహరవీరమల్లు మూవీకి ఐదేళ్లు

### ప్రమోషన్లలో పలు ఆసక్తికర విషయాలు పంచుకున్ననిధి

హరిహర వీరమల్లు మూవీ జులై 24న థియేటర్లలోకి రాబోతోంది. ఈ సందర్భంగా హీరోయిన్ నిధి అగర్వాల్ వరుస ఇంటర్వ్యూలు ఇస్తూ ప్రమోషన్లు చేస్తోంది. అయితే ఈ సినిమా మొదలై ఐదేళ్లు అవుతోంది. ఇన్నేళ్లుగా మూవీ వాయిదాలు పడుతూనే వచ్చింది. ఇన్నేళ్లు పడుతుందనే విషయం నిధి అగర్వాల్ కు తెలియదు. అందుకే మూవీకి ఒప్పుకుంది. కానీ అనుకోకుండా మూవీ షూటింగ్ కు ఇన్నేళ్లు పట్టింది. అయితే ఈ ఐదేళ్లు నిధి వేరే సినిమాలు కూడా పెద్దగా చేయలేదు. ఎందుకంటే అందుకు నిధి చేసుకున్న వీరమల్లు అగ్రిమెంట్. ఈ అగ్రిమెంట్ ప్రకారం సినిమా అయిపోయేదాకా వేరే మూవీలు ఒప్పుకోవడానికి వీల్లేదు. మరి ఈ ఐదేళ్లు ఫైనాన్షియల్ గా ఎలాంటి ప్రాబ్లమ్ రాలేదా అంటూ ఓ విలేకరి అడిగిన ప్రశ్నకు నిధి ఆన్సర్ ఇచ్చింది. ప్రతి నెల నాకు ఒక్క షాప్ ఓపెనింగ్ అయినా వచ్చేది. దాంతో పాటు- యాడ్ ప్రమోషన్లు కూడా వచ్చాయి. అందుకే వాటితో మేనేజ్ చేశాను. ఇన్నేళ్లు ఆలస్యం అయినా ఓ మంచి పాత్రతో వస్తున్నాను అనే మంచి ఫీల్ అయితే ఉంది. అంటూ తెలిపింది నిధి అగర్వాల్.

# సోషియో డ్రామాగా వస్తున్న పరదా మూవీ

అనుపమ పరమేశ్వరన్ కీలక పాత్రలో ప్రవీణ్ కండ్రేగుల తెరకెక్కించిన చిత్రం 'పరదా'. భిన్నమైన సోషియో డ్రామా కథాంశంతో రూపొందింది. ఆగస్టు 22న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్నట్లు టీమ్ అధికారికంగా ప్రకటించింది. తాజాగా ఈ సినిమా నుంచి థీమ్ ఆఫ్ పరదా 'యత్ర నార్యస్తు పూజ్యంతే..' అనే పాటను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు- చేసిన ఈవెంట్‌కు నిర్మాత సురేశ్‌బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఒక మంచి విడుదల తేదీ దొరకడానికి ఆరు నెలలు పట్టింది. అన్ని ఏర్పాట్లు- చేసుకున్న తర్వాత అదేరోజు పెద్ద సినిమా రిలీజ్ అయ్యేది. థియేటర్లు దొరకలేదు. అందుకే ఇంత సమయం పట్టింది. నిజం చెప్పాలంటే.. ఒక అమ్మాయి ప్రధాన పాత్రలో నటించిన సినిమా వస్తుందంటే.. ఎవరూ ముందుకురారు. నిర్మాతలు, ఓటీటీ- సంస్థలు, ఒక్కోసారి ఆడియన్స్ కూడా ప్రోత్సహించడానికి ముందుకురారు. అది ఎంత మంచి సినిమా అయినా అంతే. దాన్ని తప్పు అని నేను అనడం లేదు. అది వాస్తవం. 'పరదా' కారణంగానే ఈ వాస్తవాన్ని తెలుసుకున్నాను. మా సినిమా సంవత్సరం క్రితమే రెడీ అయింది. ఏడాదిగా మా టీమ్ పడిన కష్టం దగ్గర నుంచి చూశాను. ఇది చిన్న సినిమా అని అందరూ చెబుతున్నారు.. కానీ ఇది చాలా మంచి సినిమా. ఎన్నో కమర్షియల్ మూమెంట్స్ ఉంటాయి. 'పరదా'ను థియేటర్‌లలో చూడాలని కోరుకుంటు-న్నాను. ఇప్పటివరకూ మీ సపోర్ట్‌కు ధన్యవాదాలు. ఇకపై కూడా ఇలానే ఆదరిస్తారని ఆశిస్తున్నాను అని అనుపమ అన్నారు. చిరంజీవి పుట్టినరోజుకు మించి ఈ సినిమాను విడుదల చేయడానికి మంచి తేదీ ఉండదు. అందుకే ఆగస్టు 22న దీన్ని ప్రేక్షకుల ముందుకు తీసుకురావాలని నిర్ణయించాం. నా మొదటి చిత్రం 'సినిమా బండి'కి ఇఫీలో అవార్డు వచ్చినప్పుడు నేను చిరంజీవి దగ్గర నుంచి దీవెనలు తీసుకున్నాను. 10 ఏళ్ల క్రితం రామానాయుడు స్టూడియోలో సురేశ్ బాబును కలిశాను. అప్పుడే నన్ను ప్రోత్సహించారు. 'పరదా' కథ విన్న తర్వాత సురేశ్‌బాబు కళ్లల్లో నీళ్లు తిరిగాయి. ఇది నాకెంతో ప్రత్యేకం. సినిమా అంతా పరదాలోనే ఉండాలంటే ఏ నటీ- అంగీకరించదు. ఇలాంటి ఛాలెంజింగ్ రోల్‌కు అనుపమ ఓకే చెప్పారు. మా టీమ్ అందరికీ ఇది బాహుబలి లాంటి సినిమా అని దర్శకుడు చెప్పారు. దీని -ట్రైలర్ చూసి నిజంగా షాక్ అయ్యాను. చిత్రబృందమంతా ఎంతో ఆసక్తిగా పనిచేసింది. ధైర్యంగా దీన్ని తీశారు. సినిమా పరిశ్రమ ముందుకుసాగాలి అంటే ఇలాంటి చిత్రాలు రావాలి. నటీనటులంతా వారి పాత్రలకు వందశాతం న్యాయం చేశారని నిర్మాత సురేశ్‌బాబు చెప్పారు. సినిమా ఎప్పుడు విడుదలైందనేది ముఖ్యం కాదని.. ఎంత విజయం సాధించిందనేది ముఖ్యమని సత్యదేవ్ అన్నారు.




# ఆస్కార్ లెవల్లో మహేశ్ మూవీకి ప్లాన్



దర్శకధీరుడు రాజమౌళి ఏం చేసినా భారీ ప్లాన్ తోనే చేస్తాడు. ఇప్పుడు మహేశ్ బాబుతో తీస్తున్న ఎస్ ఎస్ ఎంబీ29 సినిమా కోసం భారీ ప్లాన్ చేస్తున్నాడంట. ఆస్కార్ అవార్డు కోసం రాజమౌళి బిగ్ స్కెచ్ వేస్తున్నట్టు- తెలుస్తోంది. ఆల్రెడీ త్రిబుల్ ఆర్ మూవీతో ఒకటి తీసుకొచ్చాడు. ఇప్పుడు ఇంకోదానిపై కన్నేసినట్టు తెలుస్తోంది. అయితే తెలుగు నిర్మాణ సంస్థలతో మూవీ చేస్తే ప్రతిసారి ఫారిన్ కేటగిరీలో నామినేషన్స్ వేయాల్సి వస్తోంది. అప్పుడు ఆస్కార్ అవార్డుల అవకాశాలు బాగా తగ్గిపోతున్నాయి. ప్రస్తుతం మహేశ్ తో చేస్తున్న మూవీని శ్రీ దుర్గా ఆర్ట్స్ బ్యానర్ మీద డాక్టర్ కెఎల్ నారాయణ నిర్మిస్తున్నారు. తెలుగు బ్యానర్ మీద కాకుండా హాలీవుడ్ బ్యానర్ ను మెయిన్ నిర్మాణ సంస్థగా చూపించేందుకు రాజమౌళి ప్రయత్నిస్తున్నారంట. అందుకోసం హాలీవుడ్ కు చెందిన నిర్మాణ సంస్థలతో చర్చలు జరుపుతున్నట్టు- తెలుస్తోంది. హాలీవుడ్ నిర్మాణ సంస్థను మొదటి ప్రొడ్యూసర్ గా చూపించి కేఎల్ నారాయణను రెండో సంస్థగా చూపించవచ్చు. అలా చేస్తే మూవీ హాలీవుడ్ కోటాలో నేరుగా ఆస్కార్ అవార్డుకు నామినేట్ చేయొచ్చు. అప్పుడు ఎక్కువ విభాగాల్లో ఆస్కార్ కు నామినేషన్స్ వేయొచ్చు. కాకపోతే మూవీ షూట్ ను డైరెక్ట్ గా ఇంగ్లిష్ లో చేయాలి. అదేమంత పెద్ద కష్టం కాకపోయినా.. కొంత బడ్జెట్ పెరుగుతుంది. ఆ లెక్కలు అన్నీ కార్తికేయ చూసుకుంటున్నట్టు- తెలుస్తోంది. అన్నీ కుదిరితే త్వరలోనే దీనిపై అనౌన్స్ మెంట్ వస్తుంది.

HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NUMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM